సంపుటి : 18
సంచిక : 102
Vol : 18
Issue : 102
RNI NO: TEL/TEL/2009/28544
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్



# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, ఆదివారం 14 జూన్ 2026
Karimnagar, Sunday 14 June 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

## బంగ్లాదేశీయులు అరెస్టు..



- హైదరాబాద్‌లో అక్రమంగా నివాసం
- అనుమతి పత్రాలు లేకుండానే ఉంటున్న వైనం
- నలుగురు మహిళలు, ముగ్గురు పురుషులు

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : హైదరాబాద్‌లో అక్రమంగా దేశంలోకి చొరబడిన ఏడుగురు బంగ్లాదేశ్ పౌరులను తెలంగాణ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజులరామారం హెచ్‌ఏఎల్ ప్రాంతంలో ఓ ఇంట్లో అద్దెకు ఉన్న వీరు.. అక్రమంగా నివసిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో జీడిమెట్ల స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ తన బృందంతో కలిసి అక్కడకు చేరుకుని సోదాలు నిర్వహించడంతో... ఏడుగురు విదేశీయులు అక్కడ

(మిగతా 7లో...)



## కేంద్రంపై కాంగ్రెస్ పోరుబాట!



### ప్రత్యక్షంగా పాల్గొననున్న రాహుల్‌గాంధీ

పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ : పేపర్ లీకేజీ, పరీక్షల్లో స్కాంలు వంటి అంశాల్లో కేంద్ర సర్కార్ వైఫల్యాలపై పోరాడేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. ఆ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. ఇటీవల నీట్ పేపర్ లీకేజీ, సీబీఎస్ఈ పరీక్షా ఫలితాల్లో అవకతవకలు, నిరుద్యోగం వంటి అంశాలపై రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టనుంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, పలు సంస్థలతో

(మిగతా 2లో...)

## నమ్మిన 'బంటు' కుప్పకూలింది



7లో

- జోర్హాట్ విమాన ప్రమాదంలో ఐదుగురు సిబ్బంది మృతి..
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన వాయుసేన
- అమరులైన వారిలో స్క్వాడ్రన్ లీడర్ ప్రశాంత్ సింగ్ సహా ఐదుగురు జవాన్లు
- ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించిన వాయుసేన అధికారులు



## నాలుగో స్తంభం అంటే ఇంత చులకనా?

- ఆ ఉపసర్పంచ్‌కు ఎందుకంత పొగరు...
- వార్త రాసినందుకు 'పీపుల్స్‌డైరీ'పై దుర్భాషలాడిన వైనం
- పత్రికను కించపరుస్తూ వ్యాఖ్యలు...
- సర్పంచ్ ఉన్నా కూడా లేనట్టేనా...?
- శాయంపేటలో ఉపసర్పంచ్ పెత్తనం ఏంటో!
- తప్పు జరిగినా తప్పించుకునేందుకు తంటాలెందుకు
- ఉపసర్పంచ్‌పై పోలీసులకు ఫిర్యాదు...

**పీపుల్‌డైరీ–శాయంపేట :** శాయంపేట గ్రామపంచాయతీలో జరిగిన ఒక ఘటనపై ఉన్నది ఉన్నట్టు 'పీపుల్స్‌డైరీ' దినపత్రికలో వార్త రాసినందుకు ఉపసర్పంచ్ తన నోటిదూలను ప్రదర్శించాడు. నోటికొచ్చినట్టు దుర్భాషలాడడమే కాకుండా పత్రికను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసి తన అక్కసును బయటపెట్టుకున్నాడు. ప్రజలన్నా, పత్రికలన్నా కనీస గౌరవం లేని ఇలాంటి వ్యక్తులను ఎన్నుకుంటే గ్రామపంచాయతీలు తిరోగమన దిశలో పయనించడం ఖాయం. జరిగిన తప్పిదంపై వార్తా కథనాలు ప్రచురితమైనప్పుడు కనీసం ఎలా స్పందించాలో తెలియని ఇలాంటి వాళ్లు ఇక సరైన పాలన ఎలా అందించగలరనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఆరోపణలు ఎదురైనప్పుడు వాటిని సానుకూల దృక్పథంతో తీసుకుని సమయస్ఫూర్తితో తప్పో ఒప్పో నిరూపించుకోవాల్సిందిపోయి కథనాలు రాసిన పత్రికపై అవాకులు చెవాకులు పేలడం ఎంతవరకు సమంజసమో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం.

### పోలీసులకు 'పీపుల్స్‌డైరీ' ఫిర్యాదు

పత్రికపై నోటికొచ్చినట్టు మాట్లాడిన ఉపసర్పంచ్‌పై 'పీపుల్స్‌డైరీ' యాజమాన్యం ఫిర్యాదు చేసింది. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి మరీ ఇంత నీచంగా వ్యవహరించిన ఉపసర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరడం జరిగింది. ప్రజలకు, (మిగతా 2లో...)

## కొండంత వార్నింగ్!

- ఇందిరమ్మ ఇండ్లు తెచ్చిన తంటా
- 'కొండా' ఆశయాలకు తూట్లు పొడుస్తున్న కొందరు నాయకులు
- ఇండ్ల వ్యవహారంలో నేతల అక్రమ వసూళ్లు
- వసూళ్లకు పాల్పడ్డ వారిపై డేగ కన్ను
- పారదర్శకంగా ఉండాలని కొండా హెచ్చరికలు
- నీరుగారిన మేత మేసే నేతల ఆశలు
- డివిజన్‌లలో మారుతున్న రాజకీయ పరిణామాలు
- చక్రం తిప్పుతూ యువతను చేరదీస్తున్న మాజీలు
- మద్యం దావత్‌లు మధ్యరాత్రి మీటింగులు
- గోప్యంగా వివరాలు సేకరిస్తున్న కొందరు లీడర్లు
- అక్రమ వసూళ్లకు పాల్పడ్డ వారిపై బాస్ సీరియస్



2వ పేజీలో..

## రోడ్లపై దయచేసి ఇలా చేయకండి

» ఏ పనికైనా ఒక పద్ధతి ఉంటుంది » హైదరాబాద్ సీపీ సజ్జనార్



పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : సాఫ్ట్‌వేర్ రంగంలో వర్క్ ఫ్రమ్ హోమ్, వర్క్ ఫ్రమ్ ఎనీవేర్ అనే మాటలు మనం వినే ఉంటాం. కానీ హైదరాబాద్ ఐటీ కారిడార్ పరిధిలో ఓ వ్యక్తి ఏకంగా వర్క్ ఫ్రమ్ బైక్ అంటూ నడిరోడ్డుపై ప్రాణాంతక విన్యాసానికి తెరలేపాడు. బైక్ నడుపుతూ.. దానికి ముందు భాగంలో ల్యాప్‌టాప్‌ను అమర్చుకుని, రోడ్డుపై వెళ్తూనే ఆఫీస్ పనులు, కోడింగ్ చేసుకుంటూ వెళ్తున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. లైకులు, వ్యూస్ కోసమో లేదా ఆఫీస్ డెడ్‌లైన్ల ఒత్తిడి వల్లో (మిగతా 2లో...)



2లో

## జాహ్నవి మిస్సింగ్ కేసులో ట్విస్ట్

» కీలకమైన కుక్క మృతి! » స్థానికంగా చర్యనీయాంశమైన ఘటన

» కేసులో ఆ శునకమే ప్రధానం... » కుక్క మరణంతో క్లిష్టంగా మారిన కేసు

## కీసర జెడ్పీహెచ్‌లో సమస్యల సహవాసం

600 మంది విద్యార్థులకు రెండే టాయిలెట్లు «

తాగునీటి సదుపాయాలు కూడా అధ్వాన్నం «



2లో

# నాలుగో స్తంభం అంటే ఇంత చులకనా?

(మొదటి పేజీ తరువాయి)

మీడియాకు జవాబుదారీ తనంగా ఉండి సహకరించాలే తప్ప ప్రతికూల వార్తలకు తట్టుకోలేక దుర్భాషలాడడం తగదని పేర్కొన్నారు.

**ఉపసర్పంచ్ అక్రమాలపై ఫోకస్ చేస్తాం...**

ఇకమీదట శాయంపేట ఉపసర్పంచ్ ఆగడాలపై 'పీపుల్స్‌డైరీ' నిఘా టీం కన్నేసి ఉంచనుంది. గతంలో కూడా ఆయన ఉపసర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన విషయం తెలిసిందే. అతడిపై అనేక అవినీతి, అక్రమ ఆరోపణలు గ్రామస్తుల నుంచి విన్పిస్తున్నాయి. అంతేకాక గ్రామంలో ప్రశ్నించిన వారిపై పగబట్టడం, వారికి ప్రభుత్వ ఫలాలు దక్కకుండా చేయడం లాంటి చర్యలకు ఒడిగడుతున్నాడని గ్రామస్తుల నుంచి సమాచారం అందుతోంది. ఇలాంటి చర్యలను ఆధారాలతో సహా సేకరించి ఆయన అక్రమాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు 'పీపుల్స్‌డైరీ' దినపత్రిక సిద్ధంగా ఉంది.

**జోకుడు వార్తలే కావాలా నాయనా...?**

**ప్రజా సమస్యలపై వార్తలు రాస్తే గిట్టదా...**

సదరు ఉపసర్పంచ్‌కు అనుకూలంగా జోకుడు వార్తలు రాసేవారంటే ఇష్టం కాబోలు. 'పీపుల్స్‌డైరీ' పత్రిక వలె ప్రజా సమస్యలపై వార్తలు రాస్తే గిట్టడం లేదు. పత్రికలు ఎప్పుడైనా ప్రజల పక్షాన నిలిచి వార్తలు రాసినప్పుడే నిజమైన జర్నలిజంగా గుర్తింపు పొందుతాయి. బాధ్యత లేని ఇలాంటి వారిని పీపుల్స్‌డైరీ ఎల్లపుడు నిలదీస్తూనే ఉంటుంది. పీపుల్స్‌డైరీ ఎప్పుడు ఒకరికి అనుకూలంగా వార్త రాయదని సదరు ప్రజాప్రతినిధి గుర్తించాల్సి ఉంది.

**గ్రామంలో ఇటీవల ఏం జరిగింది?**

**ఉప సర్పంచ్ ఎందుకు రెచ్చిపోతున్నాడు?**

శాయంపేట మండల కేంద్రంలో ఇటీవల ప్రజలు సేవించే వాటర్ ట్యాంకులో కోతులు పడి మృతిచెందాయని ఆరోపణ ఉంది. అయితే స్థానిక ప్రజలు తాగునీరు దుర్వాసన వస్తోందని ఎన్నిసార్లు చెప్పినా గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోలేదు. చివరకు కోతుల మృతదేహాలు ట్యాంకులోనే కుళ్లిపోయి దుర్వాసన మరింత పెరగడంతో ప్రజలు గగ్గోలు పెట్టి సిబ్బందిపై తీవ్ర ఒత్తిడి తేవడంతో ట్యాంకు తెరిచి చూడగా కోతుల కళేబరాలు ఉండడాన్ని గమనించారు. అయితే అప్పటికే అవే నీటి రోజుల తరబడి గ్రామస్తులు వినియోగించడం ఆందోళన కలిగించింది. ఈ సంచలన విషయాన్ని బయటకు పొక్కకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం, సిబ్బంది పకడ్బంధీ చర్యలు చేపట్టారు. చివరకు ఈ దారుణ ఘటన 'పీపుల్స్‌డైరీ' దినపత్రిక దృష్టికి రావడంతో వార్త కథనాన్ని ప్రచురించడం జరిగింది. పత్రికలో వార్త కథనం రావడాన్ని తట్టుకోలేని ఉపసర్పంచ్ 'పీపుల్స్‌డైరీ' పత్రికను టార్గెట్‌చేసి దుర్భాషలాడడం ప్రస్తుతం మరింత సంచలనంగా మారి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**సర్పంచ్ ఉన్నా లేనట్టేనా...?**

ఇక ఈ సంఘటన అనంతరం పత్రికలో వచ్చిన కథనాలకు సర్పంచ్ స్పందించాల్సిందిపోయి ఉపసర్పంచ్ పెత్తనం ఏమిటో అర్థం కావడం లేదు. గ్రామపంచాయతీ పాలనలో కూడా ఉపసర్పంచ్ పెత్తనమే ఉందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఇక మరో అనుమానం ఏమిటంటే నీళ్ల ట్యాంకులో కోతులు పడిన ఘటనలో సరైన సమయంలో ఉప సర్పంచి స్పందించకుండా నిర్లక్ష్యం వహించాడా? అందుకే విషయాన్ని ఇంత సీరియస్‌గా తీసుకున్నాడా? అనే అనుమానాలు కూడా కలుగుతున్నాయి.

**అక్రమార్కులపై 'పీపుల్స్‌డైరీ' పంజా**

**తట్టుకోలేక కేసులు పెడుతున్న వైనం..**

అక్రమార్కులపై అక్షర యుద్ధం చేయడంలో 'పీపుల్స్‌డైరీ' దినపత్రిక మొదటి నుంచి ముందువరుసలో ఉంటోంది. ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆర్టీఐ మాజీ కమిషనర్ సమాన్యుల భూములు కబ్జా చేస్తూ రౌడీయిజం చేయడంపై వరుస కథనాలు ప్రచురించి సంచలనం సృష్టించింది. చట్టంలోని లొసుగులను ఆసరా చేసుకుని సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్న అతడిపై వరుస కథనాలు వెలువడడంతో తట్టుకోలేని అతడు పత్రికపై అక్రమ కేసులు బనాయించి గొంతునొక్కాలని ప్రయత్నించాడు. ఈ తతంగంలో 'పీపుల్స్‌డైరీ' దినపత్రికకు అనేక ప్రజా సంఘాలు మద్దతుగా నిలిచి అక్రమార్కుడికి వ్యతిరేకంగా బరిలోకి దిగాయి.

ఇక ప్రస్తుతం శాయంపేట మండల కేంద్రంలో ప్రజలకు జరిగిన తీవ్ర ఇబ్బంది, పాలకవర్గం నిర్లక్ష్యంపై వార్తలు రాసినందుకు ఉపసర్పంచ్ ఏకంగా పత్రికకు ఫోన్ చేసి నోటికొచ్చినట్టు మాట్లాడి బెదిరింపులకు గురిచేయడం మరింత ఆందోళన కలిగించే విషయంగా ప్రజా సంఘాలు పేర్కొంటున్నాయి.







# కొండంత వార్నింగ్!

పీపుల్స్ డైరీ ప్రతినిధి వరంగల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం చేపట్టిన ఇందిరమ్మ గృహా పథకం తప్పు దారి పట్టిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పేదలకు కేటాయించాలన్న ధృడ సంకల్పంతో ఉన్న వరంగల్ తూర్పు కొండా దంపతుల ఆశలు నీరుగారుస్తున్నారనే వాదనలు వెలువడుతున్నాయి. ఇందిరమ్మ గృహాలు కేటాయిస్తామంటూ డివిజన్‌లో కొందరు వసూలు చేసిన వారిపై కొండా దంపతులు సీరియస్ అయినట్టు విశ్వసనీయ సమాచారం. "తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వాలని, లేదంటే..." అంటూ ఇచ్చిన వార్నింగ్ పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. డివిజన్ అధ్యక్షులు, చోటా మోటా నాయకులు, చివరకు మాజీ కార్పొరేటర్లు సైతము ఇందిరమ్మ గృహాల పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడ్డారనే వాదనలు వెలువడుతున్నాయి. ప్రతీ డివిజన్‌లో పేద లబ్ధిదారుల వద్ద నుండి వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపణలు కొండా దంపతులకు తెలియగానే సమావేశం ఏర్పాటు చేసిన బాస్ కమిటీలన్నిటినీ విచారించి మందలించినట్టు సమాచారం. డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ పథకం ఇతరత్రా ప్రభుత్వ పథకాల విషయాల్లో కార్యకర్తలు జోక్యం చేసుకుంటే కఠిన చర్యలు తప్పవని చెప్పకనే చెప్పారు. డివిజన్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు , డివిజన్ అధ్యక్షులు, చోటా మోటా నాయకులు ఇలాంటి చర్యలకు ఒడిగడితే పార్టీ పరమైన చర్యలు తీసుకుంటామని గట్టిగానే మందలించినట్టు తెల్సింది. ఈ విషయంలో పార్టీ శ్రేణులు కొంత నైరాశ్యం ఉండి, వర్గాలుగా విడిపోయి రాబోయే కార్యాచరణ ఎలా ఉండాలో చర్చించుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. ఇదే విషయాన్ని ఆసరాగా తీసుకుని మాజీలు యువతను పక్కన చేర్చుకుని మద్యం దావత్ ఇస్తూ మధ్యరాత్రి వరకు మీటింగ్ ఏర్పాటు చేసుకుని కార్యాచరణ రూపు దిద్దుతున్నట్టు తెల్సింది. ఇక కొన్ని డివిజన్‌లలో వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇస్తూ బయటకు పొక్కకుండా గుట్టు చప్పుడు కాకుండా లబ్ధిదారులను బతిలాడుతున్నారని బాహాటంగా చర్చ జరుగుతుంది. అండర్ రైల్వే గేటు ప్రాంతానికి చెందిన కొందరు మాజీ కార్పొరేటర్లు సైతం ఈ పాపం లో పాలు పంచుకోవటం వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వటంతో లబ్ధిదారులు సైతం నిమ్మకుండినట్టు తెల్సింది



**బాస్ మాస్ వార్నింగ్**

పేద ప్రజల వద్ద ప్రభుత్వ పథకాల పేరు పై అక్రమంగా వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని, కాంగ్రెస్ పార్టీ పేదలకోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతుంది. పేదలకు చెందాల్సిన పథకాలు తప్పుదారి పట్టిస్తూ డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేస్తే ప్రభుత్వ అధికారులైనా, పార్టీ నాయకులైనా సహించేది లేదని తూర్పు బాస్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. లబ్ధిదారులు ఎవరైనా పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు డబ్బులు అడిగితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని చెప్పకనే చెప్పినట్టు కనపడుతుంది. ఇంకేముంది కొండా దంపతులు తూర్పు రాజకీయాల్లో తమ మార్క్ మార్పు తీసుకువచ్చేలా ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్టు బహిరంగగానే చర్చనీయాంశంగా మారింది.

# కేంద్రంపై కాంగ్రెస్ పోరుబాట..

(మొదటి పేజీ తరువాయి)

కలిసి భారీ ఎత్తున వరుస నిరసనలు చేపడుతామన్నారు. ప్రస్తుతం కేంద్ర వైఫల్యం వల్ల యువత, విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వేణుగోపాల్ అన్నారు. ఈ నేపథ్యంలో అనేక ప్రాంతాల్లో రాహుల్ పర్యటించి ఆందోళన చేస్తారు. ముందుగా జూన్ 17న కోటలో విద్యార్థులతో సమావేశమవుతారు. అనంతరం ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్) జూలై 10న, పాట్నాలో జూలై 11న, జూలై 14న ఢిల్లీలో రాహుల్ విద్యార్థులు, యువతతో కలిసి ఆందోళన చేస్తారు. దేశంలో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలతో మిలియన్లకొద్దీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వారి తల్లిదండ్రులు అదనపు ఖర్చులు భరించలేకపోతున్నారని, ఉద్యోగాల నియామకాల్లో, పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించిందని వేణుగోపాల్ విమర్శించారు. ఈ నిరసనల్లో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, పీసీసీలు, డీసీసీలు పాల్గొంటారని వేణుగోపాలు తెలిపారు. కేంద్రానికి నిరసన తగిలేలా, అందరినీ ఏకం చేసే లక్ష్యంతో ఈ ఆందోళన కార్యక్రమాలుంటాయన్నారు.

# జాహ్నవి మిస్సింగ్ కేసులో ట్విస్ట్

- కీలకమైన కుక్క మృతి!
- స్థానికంగా చర్చనీయాంశమైన ఘటన
- కేసులో ఆ శునకమే ప్రధానం...
- కుక్క మరణంతో క్లిష్టంగా మారిన కేసు

**పీపుల్స్‌డైరీ-ఏపీ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాలో వారం రోజులుగా కనిపించని చిన్నారి జాహ్నవి మిస్సింగ్ కేసు తీవ్ర ఉద్రిక్తతను సృష్టించింది. పాప ఆచూకీ కోసం పోలీసులు చేపట్టిన ప్రయత్నాల్లో కీలకమైన పెంపుడు కుక్క అనూహ్యంగా మరణించడం కేసుకు కొత్త ట్విస్ట్ ఇచ్చింది. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

జాహ్నవి కనిపించకుండా పోయినప్పుడు ఆమెతో పాటు వెళ్లిన పెంపుడు కుక్క తిరిగి ఇంటికి వచ్చింది. దీంతో పోలీసులు ఆ కుక్క ద్వారా పాపను గుర్తించాలని ప్రణాళిక చేశారు. కుక్క మెడలో జీపీఎస్ ట్రాకర్ అమర్చి అడవి ప్రాంతాల్లోకి పంపారు. అయితే కుక్క మనుషులను చూసి భయపడుతుండటంతో దానిని బోనులో ఉంచి పర్యవేక్షించారు. ఈ కేసులో కుక్కే ప్రధాన ఆధారం అని పోలీసులు భావించారు.

మృతి చెందిన కుక్క నిన్నటి రోజు చిన్నారి తల్లి కుక్కతో మాట్లాడుతూ "జానును తీసుకువస్తావా?" అని అడుగుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ వీడియోలు నెటిజన్లను ఎంతగానో కదిలించాయి. అయితే ఈ కీలకమైన కుక్క ఇప్పుడు అనుమానాస్పదంగా మృతి చెందడం పోలీసులకు పెద్ద షాక్ ఇచ్చింది. కుక్క రెండు రోజులుగా విచిత్రంగా ప్రవర్తించినట్లు సమాచారం. దీంతో పోలీసులు రెండు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. రెండు అంశాలపై పోలీసులు సీరియస్ ఫోకస్ కుక్కను ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చంపేశారా? అడవిలో ఎక్కువ దూరం తిరగడం వల్ల అలసట, నీరసం కారణంగా చనిపోయిందా? ఈ రెండు అంశాలపై పోలీసులు సీరియస్‌గా విచారణ చేపట్టారు. చిన్నారి జాహ్నవి వారం రోజులుగా కనిపించకపోవడం కుటుంబ సభ్యులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.పోలీసులు ఇప్పటికే అడవి ప్రాంతాలు, చుట్టుపక్కల గ్రామాల్లో సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు.

కుక్క మరణంతో కేసు మరింత క్లిష్టంగా మారింది. ఈ సంఘటనలో ఏదైనా కుట్ర ఉందా అని కూడా పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు మరియు నెటిజన్లు చిన్నారి జాహ్నవి ఆచూకీ త్వరగా దొరకాలని ప్రార్థిస్తున్నారు. పోలీసులు కేసును మరింత తీవ్రంగా పరిశీలిస్తూ, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేసు తీవ్రతను బట్టి ఉన్నతాధికారులు కూడా దృష్టి సారించారు. చిన్నారి జాహ్నవి సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేరుకోవాలని అందరూ ఆశిస్తున్నారు.



# కీసర జెడ్పీహెచ్‌లో సమస్యల సహవాసం

### 600 మంది విద్యార్థులకు రెండే టాయిలెట్లు

**తాగునీటి సదుపాయాలు కూడా అధ్వాన్నం**


పీపుల్స్‌డైరీ-మేడ్చల్ : రాష్ట్రవ్యాప్తంగా జూన్ 15న 'బడిబాట' కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో కీసర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రానూ)లో నెలకొన్న సమస్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పాఠశాలలో పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్ల వంటి ప్రాథమిక సదుపాయాల కొరత విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోంది. పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే వీరందరికీ ఉపయోగపడేలా కేవలం రెండు టాయిలెట్ గదులు మాత్రమే ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సౌకర్యంగా లేని మరుగుదొడ్ల కొరత కారణంగా అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇక తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉంది. పాఠశాలకు నల్లా కనెక్షన్ ఉన్నప్పటికీ నీటి నిల్వ ట్యాంకు లేకపోవడంతో విద్యార్థులు నల్లా వద్దనే నీళ్లు పట్టుకొని తాగాల్సిన పరిస్థితి నెలకొంది. కొన్ని సందర్భాల్లో నల్లా ద్వారా నీటి సరఫరా లేకపోతే విద్యార్థులు బయట నుంచి నీటిని కొనుగోలు చేసి తాగాల్సి వస్తోందని సమాచారం.

అంతేకాకుండా పాఠశాల ఆవరణ పరిశుభ్రత లేకుండా చెత్తకుప్పను తలపిస్తోంది. స్కూల్ ప్రాంగణంలో ప్లాస్టిక్ బాటిళ్లు, కాగితాలు తదితర చెత్త పేరుకుపోయి ఉన్నాయి. విద్యార్థులు కూర్చునే రేకుల షెడ్డుపై ఎండుటాకులు పేరుకుపోవడంతో వర్షాకాలంలో లీకేజీల ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు.


'స్వచ్ఛమైన తాగునీరు' అని బోర్డు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ పరిసరాలు కూడా నిర్లక్ష్యానికి గురయ్యాయి. అక్కడ నరికిన చెట్ల కొమ్మలు, ముళ్లకంపలు పేరుకుపోయి ఉండటం కనిపిస్తోంది. క్లాస్‌రూమ్‌ల కారిడార్లు ఊడవక దుమ్ము, ధూళితో నిండిపోయాయి. కొన్ని తరగతి గదులకు తాళాలు వేసి ఉండగా, మరికొన్ని గదులు శుభ్రత లేక దయనీయ స్థితిలో ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

పాఠశాలలు ప్రారంభానికి ముందు విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, వెంటనే పరిశుభ్రత చర్యలు చేపట్టి టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు, తరగతి గదుల మరమ్మతులు చేపట్టాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని వారు కోరుతున్నారు.









పీపుల్స్ డైరీ
కరీంనగర్
ఆదివారం, 14 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 102


# సింగరేణిని నాశనం చేసిందే కెసిఆర్ కుటుంబం..

- నిజాన్ని అబద్ధం... అబద్ధాన్ని నిజం చేయడం కేసీఆర్ కుటుంబానికే సాధ్యం
- భూపాలపల్లికి రావాల్సిన 800 మెగావాట్ల ప్లాంటును యాదాద్రికి తరలించారు
- డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధులను ఇతర జిల్లాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఫైర్..



**భూపాలపల్లి జూన్ 13 పీపుల్స్ డైరీ :** సింగరేణిని సర్వనాశనం చేసిన వారే ఇప్పుడు దాని పరిరక్షకులుగా మాట్లాడటం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నిజాన్ని అబద్ధంగా, అబద్ధాన్ని నిజంగా మార్చే సంస్కృతి ఈ రాష్ట్రంలో ఒక్క కేసీఆర్ కుటుంబానికే అలవాటైందని ఘాటుగా విమర్శించారు. భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల ఆర్సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణిని ఆదాయ వనరుగా కాకుండా దోపిడీ కేంద్రంగా మార్చిందని ఆరోపించారు. అందినకాడికి దోచుకుని, ఇప్పుడు సింగరేణి కోసం ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మాట్లాడటం ప్రజలను మోసం చేసే ప్రయత్నమేనన్నారు.

## భూపాలపల్లిపై వివక్ష.. యాదాద్రికి వరాలు

భూపాలపల్లికి రావాల్సిన 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటును రాజకీయ ప్రయోజనాల కోసం యాదాద్రికి తరలించారని గండ్ర ఆరోపించారు. ప్రాజెక్టు వ్యయాలను అమాంతం పెంచి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. నాసిరకం సామగ్రి, అవినీతి నిర్మాణాలతో ప్లాంటును పనికిరాని స్థితికి చేర్చారని అన్నారు.

## సింగరేణి నిధుల మళ్లింపు ఎవరి హయాంలో జరిగింది?

సింగరేణి పరిధిలోని ప్రజల అభివృద్ధికి ఖర్చు చేయాల్సిన డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధులను సిద్ధిపేట, హైదరాబాద్ వంటి ఇతర ప్రాంతాలకు తరలించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదా అని ప్రశ్నించారు. గనుల వల్ల ఇబ్బందులు పడుతున్న భూపాలపల్లి ప్రజలకు న్యాయం చేయకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం నిధులను మళ్లించారని ఆరోపించారు.

## హరీష్ రావు వ్యాఖ్యలు హాస్యాస్పదం

మాజీ మంత్రి హరీష్ రావు భూపాలపల్లి పర్యటనలో సింగరేణిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని గండ్ర ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్న చందంగా సింగరేణిని బలహీనపరిచిన వారే ఇప్పుడు దాని గురించి నీతులు చెప్పడం ప్రజలు గమనిస్తున్నారు అని వ్యాఖ్యానించారు.

## ప్రజల తీర్పును ఇంకా అర్థం చేసుకోని బీఆర్ఎస్

పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో రాష్ట్రాన్ని నష్టపరిచిన బీఆర్ఎస్‌కు ప్రజలు ఇప్పటికే గుణపాఠం చెప్పారని గండ్ర అన్నారు. అయినప్పటికీ తమ తప్పులను అంగీక రించకుండా కాంగ్రెస్ ప్రభుత్వ ంపై విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు దేవన్, కాంగ్రెస్ ప్రజా ప్రతి నిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిలోనే వృద్ధ దంపతుల షష్టిపూర్తి..

- కోట్లు పెట్టినా దొరకని నిజమైన సంతోషం..
- రేగొండ లో గుండెల్ని హత్తుకుంటున్న వేడుక!

**రేగొండ జూన్ 13 పీపుల్స్ డైరీ :** నిజమైన సంతోషం కోట్లు ఖర్చు పెడితే రాదు.. ఆత్మీయుల మధ్య గడిపే ఆనంద క్షణాల్లోనే దొరుకుతుంది. నేటి సమాజంలో పెళ్లిళ్లు, వేడుకలు అంటేనే లక్షల రూపాయలు మంచినీళ్లలా ఖర్చు చేస్తూ ఆర్భాటంగా చేసుకునే రోజులివి.. అలాంటి రోజులలో సాధారణ కూలీ దంపతుల షష్టిపూర్తి వేడుక ఎలా ఉంటుంది.! వాళ్ళ కళ్ళలో నిజమైన ఆనందం... ఖరీదైన ఫంక్షన్ హాళ్లు, వందలాది బంధువుల కోలాహలం, రకరకాల విందు భోజనాలు ఉంటేనే పండుగ అనుకునే కాలంలో.. ఓ నిరుపేద జంట మాత్రం తమ నిరాడంబరతతో అందరికీ గొప్ప ఆదర్శంగా నిలిచింది.. డబ్బు కంటే మనుషుల మధ్య ఉండే ప్రేమాను రాగాలే ఎంతో గొప్పవని నిరూపిస్తూ ఉపాధిహామీ పని ప్రదేశంలోనే తమ షష్టిపూర్తి (పెళ్లి )వేడుకను జరుపుకొని గుండెల్ని హత్తుకునేలా చేసింది. ఆడంబరాలకు ఏమాత్రం తావు లేకుండా జరిగిన ఈ వేడుక ఇప్పుడు ప్రతి ఒక్కరినీ లోతుగా ఆలోచిం పజేస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేగొండ గ్రామ శివారులో ఈ వేడుక జరిగింది.. రేగొండ కు చెందిన వృద్ధ దంపతుల వివాహ బంధం విజయవంతంగా 60 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ అరుదైన సందర్భాన్ని పురస్కరించుకుని, తోటి ఉపాధిహామీ కూలీలు పని ప్రదేశంలోనే వారికి ఘనంగా 'షష్టిపూర్తి'(పెళ్లి వేడుక) నిర్వహించారు. ఉపాధి పనులు ముగిసిన వెంటనే, సాంప్రదాయ పద్ధతిలో వృద్ధ దంపతులను దండలు మార్పించి మళ్లీ పెళ్లి వేడుక



జరిపించారు. తోటి కూలీల చప్పట్లు, కేరింతల మధ్య నూతన వధూవరుల్లా మెరిసిన ఆ వృద్ధ దంపతులను స్థానిక యువకులు చాక్లెట్స్ పంచి అవే మిఠాయిలు, విందు భోజనంలా అభినందించారు. ఆ వృద్ధ దంపతుల వీడియో సామాజిక మధ్యమాల్లో ట్రోల్ అవుతుండగా వీడియోస్ చుసిన ప్రజలు సంతోషాన్ని వెక్తం చేస్తున్నారు.. ఆడుతూ పాడుతూ పని చేస్తే అలుపు సోలుపు ఏమి ఉ ండదంటూ నేటి యువతకు మంచి సందేశాన్ని అందిస్తున్నారు..

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

**జూన్ 13 పీపుల్స్ డైరీ** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు అధిక సంఖ్యలో ఇష్టానుసారంగా పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందా.... పాఠశాలల్లో నోటు బుక్కులు ,పాఠ్యపుస్తకాలు ,బెల్టులు ,టీ షర్టులు ,స్పోర్ట్స్ డ్రెస్సులు వాటి పెరిట మార్కెట్లో దొరికే రేట్ల కన్నా ఎక్కువగా డబ్బులు తీసుకుని వారికి ఇవ్వడం జరుగుతుంది. అవే బుక్స్ ,పాఠ్యపుస్తకాలు ,టీ షర్ట్స్ ,స్పోర్ట్స్ డ్రెస్సులు బయటి నుండి అనుమతి లేవని చెప్తున్నారు ,సామాన్య ప్రజల పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉన్నత విద్య అభ్యసించాలని కూలినాలి చేసుకుంటున్న ప్రజలు పిల్లల భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలలకు పంపించడం తప్పా ..?.ప్రైవేటు పాఠశాలల్లో నర్సరీ విద్యార్థికకే లక్ష రూపాయల పైబడి ఫీజులు ఉండడం చాలా బాధాకరం రాబోయే రోజులలో ఉన్నత విద్యను అభ్యసించే పరిస్థితిలలో సామాన్య ప్రజలకు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో సరియైన వసతులు లేక క్రీడా ప్రాంగణం లేక పిల్లలను ర్యాంకుల కోసమే మేనేజ్మెంట్ చూస్తూ క్రీడలను ప్రోత్సహించడం లేదు, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం విద్యార్థులను 10/10 ఫలితాలకోసమే చూడడం వారి మానసిక స్థితులను పట్టించుకోకపోవడం లేదు,పాఠశాలల్లోని వ్యాన్లకు ఫిట్నెస్ ఉండేలా చూసి రోడ్లపైకి పంపించాలని కోరారు. పాఠశాలల్లో ఉండే విద్యార్థిని విద్యార్థులకు సరియైన పౌష్టికాహారం అందివ్వక పలుమార్లు వాంతులు ,విరోచనాలతో పాటు కొంతమంది విద్యార్థులు పాఠశాలల్లో నే చనిపోవడం జరిగింది అంతేకాకుండా విద్యార్థులను బాగా చదవాలని మేనేజ్మెంట్ వారిని ఇబ్బందుల గురి చేస్తే బిల్డింగులపై దూకి వాళ్లు రకరకాల




కారణాలతో చనిపోవడం జరుగుతుంది ప్రైవేట్ పాఠశాలల్లో సంబంధిత ప్రభుత్వ అధికారులు ,ఎమ్మెల్యేలు, మంత్రులు వారి పరిధిలో ఉన్న పాఠశాలలను తనిఖీ చేయాలి. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు వివరాలు మరియు పాఠశాల యజమాన్యం తీసుకుంటున్న ఫీజు వివరాలను నోటీసు బోర్డుపై పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన 25 శాతం ప్రభుత్వ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు ప్రతి ప్రైవేట్ పాఠశాలలో అవకాశం కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పైన తగు చర్య తీసుకుని ఫీజులను తగ్గిస్తూ ప్రజలను ఆదుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి టి. వై బహుజన్, కందె సుధాకర్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాక రమేష్, మాట్ల వెంకటస్వామి, అంబాల చక్రపాణి, పొన్నాల వినోద్ కుమార్ , కొమ్ముల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతికి బాటలు వేసిన 12 ఏళ్ల మోదీ పాలన

- స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో బీజేపీ నేత గంగాడి కృష్ణారెడ్డి.

**హుజురాబాద్, జూన్ 14: (పీపుల్స్ డైరీ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు నిర్వహిస్తున్న "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా శనివారం హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనలో భారత్ అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించి ప్రపంచ దేశాల సరసన నిలిచిందన్నారు. పేదరిక నిర్మూలన, డిజిటల్ విప్లవం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం గణనీయమైన విజయాలు సాధించిందని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమంగా మారి ందని, అదే స్ఫూర్తితో ప్రభుత్వ పాఠ శాలలను పరిశుభ్రంగా తీర్చి దిద్దేందుకు "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమం కొనసాగు తోందన్నారు. పరిశుభ్రత అనేది కేవలం ఒక కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, ఇల్లు మరియు పాఠశాల నుంచే పరిశుభ్రత ప్రారంభం కావాలని విద్యార్థులకు సూచించారు. తమ పరిసరా లను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యక రమైన సమాజ నిర్మాణానికి ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల



కల్పనకు చర్యలు చేపడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు గంగిశెట్టి ప్రభాకర్, మాజీ పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, కౌన్సిలర్ పంజాల మనోజ్, సెంట్రల్ ఫిలిం బోర్డ్ సభ్యుడు సబ్బని రమేష్, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛ పాఠశాల గదుల పరిశుభ్రత


## కేంద్రమంత్రి సంజయ్ పిలుపుతో కదిలిన బిజెపి నాయకులు



**సైదాపూర్ జూన్ 13( పీపుల్స్ డైరీ ) :** భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలన స్ఫూర్తితో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన స్వచ్ఛ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15 సోమవారం రోజున పాఠశాలలు ప్రారంభం అవుతున్న సందర్భంగా పార్లమెంటు పరిధిలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాల తరగతి గదులను పరిసరాల ప్రాంతాలను శుభ్రం చేయవాలని పిలుపునివ్వడం జరిగింది. కావున ఈరోజు మన మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దంచనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల తరగతి గదులను పరిసరాల ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి ఆకునూరు సర్పంచ్ గుర్రాల స్వతంత్ర, రాములపల్లి సర్పంచ్ హనుమండ్ల రామ్ రెడ్డి,మాజీ ఎంపిటిసి జంపాల సంతోష్, మాజీ మండలాధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ కార్తీక్, రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి ,వీరారెడ్డి, ఓజ్జ రాజు, మునిపల అశోక్, బైర శ్రీనివాస్ సందుపట్ల సత్యం, గాజుల రమేష్, యాదగిరి,యువ మోర్చా నాయకులు పెరుమల్ల భరద్వాజ, వడ్నాల రఘు,బూత్ అధ్యక్షులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రక్తదాన శిబిరం ప్రారంభం

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ...



**హుజురాబాద్, జూన్ 14 (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రక్తదానం మహాదానమని, ఒక వ్యక్తి చేసిన రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడగలదని అన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమాజంలో రక్తదానంపై మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమవుతుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలవవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద రక్తదాతలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో అనేక మంది యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.

# ఇసుక కుప్పలను సీజ్ చేసిన ఎస్సై



**వీణవంక జూన్ 13( పీపుల్స్ డైరీ) :** మండలం లోని కొండపాక గ్రామంలో 50 ఇసుక ట్రిప్పులను గుర్తించిన ఎస్సై ఆవుల తిరుపతి బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ ఆంజనేయులు, వినీత్ లు, ఎస్ఏటీ కానిస్టేబుల్ ల సహాయం తో దాడి చేసి వాటిని సిజ్ చేశారు. సల్పుల సమ్మయ్య, అవాల గిరిబాబు నల్లగాశ శ్రీనివాస్, మేడుదుల రాజు, నాగుల రాజు ల వద్ద 50 ట్రిప్ ల ఇసుకను సీజ్ చేసి తహసీల్దార్ కు అప్పగించడం జరిగింది, అలాగే మానేరు వాగునుండి అక్రమంగా ఇసుక లిఫ్ట్ చేస్తున్న సల్పుల అశోక్ గోద రాజేందర్ లకు చెందిన రెండు (02) ఎస్కేవేటర్స్ ను అలాగే నాగుల సదయ్య కు చెందిన ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగింది అని ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

# వ్యవసాయ బావుల వద్ద మోటార్ల కాపర్ వైర్ చోరీ



**సైదాపూర్ జూన్ 13 ( పీపుల్స్ డైరీ) :** రైతుల వ్యవసాయ బావుల వద్ద దొంగలు చేతివాటం ప్రదర్శించారు. రాత్రికి రాత్రే మోటార్లు, పైపులు ఎత్తుకెళ్లి అన్నదాతలకు కన్నీరు మిగిల్చారు. సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. దుద్దెనపల్లి గ్రామానికి చెందిన రైతులు కొమ్ముల కొమురయ్య, మట్టెల మల్లయ్య, కాశవేణి జగన్ లకు గ్రామంలోని 'మామిడి చెరువు కట్ట' కింద వ్యవసాయ భూములు ఉన్నాయి. శనివారం ఉదయం 7 గంటల సమయంలో రైతులు రోజువారీ పనుల నిమిత్తం తమ పొలాల వద్దకు వెళ్లగా, దొంగతనం జరిగినట్లు గుర్తించారు. బావుల వద్ద అమర్చిన మూడు వ్యవసాయ మోటర్లను గుర్తుతెలియని దుండగులు అపహరించుకుపోయారు. వాటితో పాటు మోటార్లలోని కాపర్ వైరు, మోటార్ పైపులు, నీటి పైపులను సైతం ఎత్తుకెళ్లారు. దొంగిలించబడిన ఈ సామగ్రి విలువ సుమారు రూ. 50,000 వరకు ఉంటుందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పంటలు సాగుచేసుకుంటున్న తమకు ఈ దొంగతనం తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని వాపోయారు. ఈ ఘటనపై శనివారం బాధిత రైతులు ముగ్గురూ కలిసి సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తక్షణమే దర్యాప్తు జరిపి, దొంగలను పట్టుకుని, దొంగిలించబడిన వస్తువులను రికవరీ చేసి తమకు న్యాయం చేయాలని రైతులు పోలీసులను కోరారు.

పీపుల్స్ డైరీ

కరీంనగర్

ఆదివారం, 14 జూన్ 2026

సంపుటి : 18, సంచిక : 102




## స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 13 :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసి దిగ్విజయంగా కొనసాగుతున్న సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు బిజెపి హుస్నాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర, బాలికల పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలను, తరగతి గదులను శుభ్రపరిచి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపి సీనియర్ నాయకులు, ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు లక్కిరెడ్డి తిరుమల, మహిళా మోర్చా రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు తోట స్వరూప, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, పట్టణ బిజెపి నాయకులు తగరం లక్ష్మణ్, రాయికుంట చందు,గుత్తికొండ విద్యాసాగర్, విలాసాగరం మురలీమోహన్, భోగ మహేష్కర్, ఇల్లందుల తిరుపతి, ఎర్రోజు సాయికృష్ణ, నారోజు నరేష్, ఎర్రవెల్లి ప్రశాంత్, బొప్పిశెట్టి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో రైతు మృతి



**హుజురాబాద్, జూన్ 13: (పీపుల్స్ డైరీ) :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన రైతు కొండం రాజిరెడ్డి వడదెబ్బకు గురై మృతిచెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, రాజిరెడ్డి గత రెండు రోజులుగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఇటీవల ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు వెంటనే హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు రాజిరెడ్డికి భార్య సునీతతో పాటు ఎనిమిదో తరగతి చదువుతున్న కుమారుడు సాత్విక్ రెడ్డి ఉన్నారు. రైతు మృతితో కందుగుల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు స్థానికులను కలచివేశాయి.


## గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**వివో, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు-ఎమ్మెల్యే నాగరాజు**



**హసన్ పర్తి, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** గ్రామాల సమగ్ర అభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారత, ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవల అందుబాటే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అన్నారు. హసన్పర్తి మండల పరిధిలోని అర్వపల్లి, సీతంపేట, జయగిరి, అనంతసాగర్ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే నాగరాజు వివో భవనాలు, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతసాగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వివో భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామపంచాయతీ భవనాలు గ్రామ పాలనకు కేంద్రాలుగా, వివో భవనాలు మహిళా సంఘాల అభివృద్ధికి వేదికలుగా ఉపయోగపడతాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని, వివో భవనాల ద్వారా సంఘాల సమావేశాలు, పొదుపు కార్యక్రమాలు, నైపుణ్య శిక్షణలు మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. గ్రామాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్న ఎమ్మెల్యే నాగరాజు, ప్రజల సహకారంతో ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**హసన్ పర్తి, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** హన్మకొండ జిల్లా ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్, సీనియర్ జర్నలిస్ట్ కందుకూరి సంజీవ్ అమ్మ కందుకూరి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సమ్మక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సమ్మక్క ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్ర ప్రపంచ దేశాలకు చాటిన ఘనత బీజేపీ పార్టీది

- **భారత జాతి గర్వించేలా మోడీ పుష్కర కాల పాలన..**
- **మీడియా సమావేశంలోరాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ,**




**భూపాలపల్లి జూన్ 13 పీపుల్స్ డైరీ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, 12 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మూగ జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, హాజరై మోడీ ప్రభుత్వ విజయాలను వివరించారు. వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ, పుష్కరకాల పాలనను ఎలాంటి మచ్చ లేకుండా భారత జాతి గర్వపడేలా పూర్తి చేశారని, భారతీయ జనతా పార్టీ ఆయన నాయకత్వంలో దేశానికి సుస్థిరమైన, ప్రజాకేంద్రిత పాలన అందించిందని పేర్కొన్నారు. దేశ చరిత్రను, సంస్కృతిని, విశ్వాసాలను ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడిగా మోడీ,నిలిచారని అన్నారు. ఒకప్పుడు ఆర్థిక సంక్షోభంలో ఉన్న భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఎదిగిందని, కాపిటల్ ఎక్స్‌పెండిచర్ భారీగా పెరిగి మౌలిక సదు-పాయాల అభివృద్ధి వేగవంతమైందని తెలిపారు. మహిళల గౌరవాన్ని కాపాడేందుకు కోట్లాది మరుగుదొడ్లు నిర్మించడం, నాలుగు కోట్లకు పైగా ఇళ్లను నిర్మించి పేదల సొంతింటి కలను సాకారం చేయడం, కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు అందించడం వంటి కార్యక్రమాలు చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ. 6,000 ఆర్థిక సహాయం, ఎరువులపై భారీ సబ్సిడీలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, జాతీయ రహదారుల విస్తరణ, విమానాశ్రయాల సంఖ్య పెంపు, ప్రతి ఇంటికి తాగునీరు అందించే కార్యక్రమాలు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అలాగే 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడం, మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశీయ తయారీని ప్రోత్సహించడం, రక్షణ రంగంలో దిగుమతుల దేశం నుంచి ఎగుమతుల దేశంగా భారత్ ఎదగడం, గ్రీన్ ఎనర్జీ రంగంలో ముందంజ వేయడం, ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవడం, దేశ భద్రతను బలోపేతం చేయడం మోడీ ప్రభుత్వ విశిష్ట విజయాలని తెలిపారు. రామ మందిర నిర్మాణం, దేశ సమైక్యతకు ప్రాధాన్యం, ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచే పాలన, ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ఠను పెంచడం వంటి అనేక అంశాల్లో మోడీ గారు చరిత్ర సృష్టించారని కొనియాడారు. రామగుండం ఎరువుల కర్మాగారాన్ని రూ. 6300 కోట్లతో పునరుద్ధరించడం, కోచ్ ఫ్యాక్టరీ వంటి ప్రాజెక్టులు తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలని, గుజరాత్ తరహాలో అభివృద్ధి చెందిన తెలంగాణను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మోడీ మరింత ఆరోగ్యవంతంగా ఉండి దేశ ప్రజలకు ఇంకా ఎన్నో సంవత్సరాలు సేవలందించాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యవర్గ సభ్యులు నాలుగో వార్డ్ కౌన్సిలర్ కన్నం యుగదీశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికొండ రవి కిరణ్, దొంగల రాజేందర్, పెండ్యాల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి భూక్య భాగ్య, కార్యాలయం కార్యదర్శి వట్టెం తిరుపతి, అర్బన్ అధ్యక్షులు గీస సంపత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య, జిల్లా నాయకులు దేశెట్టి గోపాల్, బూర పద్మ, అజ్మీర సునీత, పద్మ పొన్నాల కొమరయ్య, విజేందర్, ఎర్ర రాకేష్ రెడ్డి, తదితరులున్నారు...

# మధ్యాహ్న భోజన పథకం అమలుపై మార్గనిర్దేశం...

- **పాఠశాల హెచ్ఎం, వంటశాల సిబ్బందితో శిక్షణ కార్యక్రమం**



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 13 :** హుస్నాబాద్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికుల కోసం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని హుస్నాబాద్ బాలుర జడ్పీ హైస్కూల్లో కాంప్లెక్స్ హెచ్ఎం కె. వాసుదేవ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా పాఠశాలలోని వంట పాత్రల పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, ఆహార పదార్థాల నిల్వ విధానం, వ్యక్తిగత పరిశుభ్రత, విద్యార్థులకు నాణ్యమైన మరియు పోషకాహారంతో కూడిన భోజనం తయారు చేసే విధానాలపై వంట కార్మికులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఆహారం తయారీ సమయంలో పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం, వంట పాత్రలను పరిశుభ్రంగా నిర్వహించడం, తాగునీటి స్వచ్ఛత వంటి అంశాలపై ప్రత్యేకంగా వివరించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం అమలు లో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మండల విద్యాధికారి బండారి మనీలా మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు పోషకాహార ప్రమాణాల మెరుగుదలకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, వంట కార్మికులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లకు ఆధారం మతం కాదు... సామాజిక న్యాయం

**డాక్టర్. తడికమళ్ళ శేఖర్.**



**హుజురాబాద్ జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** భారతదేశంలో రిజర్వేషన్ల అంశం తరచూ చర్చకు వస్తుంటుంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తున్న రిజర్వేషన్లు హిందూ మతానికి సంబంధించినవేనా? లేక సామాజిక న్యాయం కోసం అమలు చేస్తున్న విధానమా? అనే ప్రశ్నలు తరచూ వినిపిస్తుంటాయి. అయితే భారత రాజ్యాంగం, రాజ్యాంగ సభ చర్చలు, చారిత్రక పరిస్థితులను పరిశీలిస్తే రిజర్వేషన్లకు ఆధారం మతం కాదని, సామాజిక వివక్ష మరియు వెనుకబాటుతనమే ప్రధాన కారణమని స్పష్టమవుతుంది. భారతదేశంలో శతాబ్దాలుగా కొన్ని వర్గాలు సామాజికంగా అణచివేతకు గురయ్యాయి. కుల వ్యవస్థ కారణంగా విద్య, ఉపాధి, ఆస్తి హక్కులు, సామాజిక గౌరవం వంటి అనేక అవకాశాలకు దూరమయ్యాయి. సమాజంలో సమాన అవకాశాలు లభించకపోవ డంతో వారు విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడ్డారు. ఈ అసమానతలను సరిదిద్దేందుకు రాజ్యాంగ నిర్మాతలు ప్రత్యేక చర్యలు అవసరమని భావించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4) సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకునే అధికారాన్ని ప్రభుత్వానికి కల్పిస్తుంది. ఆర్టికల్ 16(4) ప్రభుత్వ ఉద్యోగాల్లో తగిన ప్రాతినిధ్యం లేని వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేసే అవకాశాన్ని ఇస్తుంది. ఆర్టికల్ 46 ప్రకారం ఎస్సీలు, ఎస్టీలు మరియు ఇతర బలహీన వర్గాల విద్యా, ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహించాల్సిన బాధ్యతను నిర్దేశించింది. అదేవిధంగా ఆర్టికల్ 330, 332ల ద్వారా పార్లమెంట్ మరియు రాష్ట్ర శాసనసభల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించబడింది. ఈ రాజ్యాంగ నిబంధనలను పరిశీలిస్తే ఎక్కడా మతాన్ని ప్రాతిపదికగా తీసుకొని రిజర్వేషన్లు ఇవ్వాలని పేర్కొనలేదు. "సామాజిక వెనుకబాటుతనం", "తగిన ప్రాతినిధ్యం లేకపోవడం", "విద్యా వెనుకబాటుతనం", "బలహీన వర్గాల అభివృద్ధి" వంటి అంశాలనే రాజ్యాంగం ప్రామాణికంగా తీసుకుంది. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కూడా రాజ్యాంగ సభలో రిజర్వేషన్లను సామాజిక న్యాయం సాధనకు అవసరమైన ఒక సాధనంగా వివరించారు. శతాబ్దాలుగా వివక్షకు గురైన వర్గాలు సమాన స్థాయికి చేరుకోవడానికి కొంతకాలం ప్రత్యేక అవకాశాలు అవసరమని ఆయన వాదించారు. రిజర్వేషన్లు అనేవి ప్రత్యేక హక్కులు కాదు, చారిత్రక అన్యాయాలను సరిదిద్దే రాజ్యాంగబద్ధమైన చర్యలని ఆయన అభిప్రాయపడ్డారు. రిజర్వేషన్ల ఉద్దేశం ఒక వర్గాన్ని మరొక వర్గంపై నిలబెట్టడం కాదు. సమాజంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం, వెనుకబడిన వర్గాలను అభివృద్ధి ప్రవాహంలోకి తీసుకురావడం, సామాజిక న్యాయాన్ని స్థాపించడం ప్రధాన లక్ష్యం. అందుకే రిజర్వేషన్లు భారత రాజ్యాంగంలోని సామాజిక న్యాయం సూత్రాలకు ప్రతీకగా నిలిచాయి. కాబట్టి చారిత్రకంగా, రాజ్యాంగపరంగా, న్యాయపరంగా పరిశీలించినప్పుడు ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు మతం ఆధారంగా కాకుండా సామాజిక వివక్ష, అణచివేత, విద్యా మరియు ఆర్థిక వెనుకబాటుతనాన్ని అధిగమించేందుకు కల్పించబడ్డాయని స్పష్టమవుతోంది. రిజర్వేషన్లకు ఆధారం మతం కాదు... సామాజిక న్యాయం. సామాజిక న్యాయమే భారత రాజ్యాంగం యొక్క ఆత్మ.

# మన బడి-మన బాధ్యత": ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రతకు శ్రీకారం

- **బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ భీమదేవరపల్లి,**



**భీమదేవరపల్లి జూన్ 13 (పీపుల్స్ డైరీ ) :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు మండలంలో "మన బడి -- మన బాధ్యత" కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ నేతృత్వంలో భీమదేవరపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం భారీ ఎత్తున పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వంగర, గట్లనర్సింగపూర్,కొత్తకొండ, రసూలపల్లి,భీమదేవరపల్లి, కొత్తపల్లి,మాణిక్యపూర్, రంగయ్యపల్లి తదితర గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలను,తరగతి గదులను నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా శుభ్రం చేశారు.

**శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ...**

"ప్రభుత్వ పాఠశాలలను అందంగా, పరిశుభ్రంగా ఉంచడం కేవలం ప్రభుత్వం పనే కాదు, మన అందరి సామాజిక బాధ్యత. కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల మెరుగైన సౌకర్యాలను కల్పిస్తోంది. కాబట్టి తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి."ఈ సందర్భంగా "పిల్లలను బడిలో చేర్పిద్దాం -- ప్రభుత్వ విద్యను బలోపేతం చేద్దాం" అనే నినాదంతో గ్రామాలలో అవగాహన కల్పించారు. అలాగే గత విద్యా సంవత్సరంలో మాదిరిగానే, ఈ విద్యా సంవత్సరంలో కూడా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందజేయనున్నట్లు శ్రీనివాస్ ప్రకటించారు. ప్రస్తుతం సగం గ్రామాల్లో పాఠశాలల శుభ్రత పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లో కూడా రేపటికల్లా ఈ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేస్తామని స్థానిక నాయకులు తెలిపారు. "మన బడి -- మన బాధ్యత" అనే ఈ సామాజిక ఉద్యమాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ పాఠశాల- ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పిద్దాం

- అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి......



**అక్కన్నపేట, జూన్ 13, ( పీపుల్స్ డైరీ):**కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఘనంగా 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమం గ్రామం /మండలం అక్కన్నపేట మండల పరిధిలో గల గ్రామాలలో 13 జూన్, 2026ప్రభుత్వ పాఠశాలలను కాపాడు కుందాం- ప్రభుత్వ బడులలోనే పిల్లలను చేర్పిద్దాం భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మరియు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు నేడు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని అక్కన్నపేట హైస్కూల్లో మండల అధ్యక్షులు స్వచ్ఛయి సేవా ఈ కార్యక్రమంలో భాగంగా, స్థానిక పాఠశాల ఆవరణలను, తరగతి గదులను స్వయంగా నాయకులు, కార్యకర్తలు మరియు విద్యాశాఖ సిబ్బంది కలిసి శుభ్రం చేశారు. నీటితో పాఠశాల వరండాలను కడిగి, పరిసరా లను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.

### ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలనే ఒకే ఒక సంకల్పంతో, ప్రేమతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ బడులలో ఎంతో ఉత్తవ-ంమైన, అర్హత కలిగిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య అందుతుందని, ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు కోరారు.కేంద్ర ప్రభుత్వ, ఎంపీ విద్యా సంస్కరణలు కేంద్ర ప్రభుత్వం మరియు ఎంపీ బండి సంజయ్ ప్రభుత్వ విద్యా రంగానికి అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎంపిక చేసిన పాఠశాలలకు పీఎం (పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ )పథకం కింద నిధులు మంజూరు చేయడం. 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు సకిళ్ల పంపిణీ. విద్యార్థుల విద్యా అవసరాల కోసం మోదీ కిట్లు అం దజేయడం. ప్రభుత్వ పాఠశాలల పురోగతికి మరియు ఈ స్వచ్ఛ పాఠశాల కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సహకరించిన విద్యాశాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్ర తిని ధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రముఖులు, బిజెపి నాయకులు జనగామ వేణుగోపాలరావు కర్ణ కంటి నరేష్ వివిధ గ్రామాల, సర్పంచులు బోనగిరి మమత తిరుపతి కోహెడ సుజన్ కుమార్ . కొడముంజ బాలరాజు, వేల్పుగొండ కొమరమ్మ రవీందర్, జన్నె రవి, ఉపసర్పంచ్ బుచ్చమ్మ అర్జున్ నాయక్ ,చెరుకు సంపత్ మడక రవికుమార్ ,. నునావత్ మోహన్ నాయక్. గూగులోతు తిరుపతి, నాయక్,జంగపల్లి శ్రీనివాస్, లక్పత్ నాయక్. తీగల శ్రీనివాస్ గౌడ్ వేముల ప్రసాద్, ఇరుగు దిండ్ల రాజ్ కుమార్ , సందబోయిన కుమారస్వామి, .సంకరే సంతోష్ .సిరికొండ జగదీశ్వర చారి మోటె ఐలయ్య , బత్తినిజీవన్, తీగుల చంద్రం, కోమటి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ ,గిరిమల రాజు, గంధం సాయిలు, కొలిపాక గట్టయ్య, దారుణ రాజు, శిర్రం రాజయ్య ,లింగాల ఎల్లయ్య, లింగాల యాదయ్య,జిల్లా కనుకయ్య, రాహుల్, సంజీవరెడ్డి,ప్రభాకర్ రెడ్డి, తిరుపతి,ఆవుల కుమార్, గంగుల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించిన బత్తిని నరేష్ గౌడ్



**వీణవంక జూన్ 13( పీపుల్స్ డైరీ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 ఏళ్ల ప్రజాసేవ, అభివృద్ధి సుశాసన స్ఫూర్తితో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు, మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ నాయకులు, కార్యకర్తలు పాఠశాల ప్రాంగణాలను శుభ్రపరిచి, విద్యార్థులకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే నరేష్ గౌడ్ మాట్లాడుతూ పరిశు భ్రమైన పాఠశాల వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడు తుందని వారు అన్నారు. అదేవిధంగా "మన బడి – – మన బాధ్యత" అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, గ్రామాల్లోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక సదు-పాయాలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కనుమల్ల గణపతి హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని, భవిష్యత్ తరాల కోసం మెరుగైన విద్యా వాతావరణాన్ని నిర్మించే ందుకు అందరూ సహకరించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ ముప్పాలా రఘు మాజీ మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి సర్పంచులు దాట్ల వీరస్వామి కొలిపాక శ్రీనివాసు తనకు సంధ్య నల్లగొండ రాజారాం సారమ్మ సారయ్య మండల ప్రధాన కార్యదర్శి ఉడుత కుమార్ పెద్ది మల్లారెడ్డి ఎనగంటి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు పార్లపల్లి స్వామి మడుగూరు సమ్మిరెడ్డి, ముత్యాల రవీందర్ దాసరి భాస్కర్ గౌడుగు వినోద్ సముద్రాల దామోదరు మడికొండ వెంకన్న మోటం శ్రీనివాస్ కంకల సంతోష్ కూచనపల్లి రాకేష్ కొలిపాక వెంకటేష్ దేవాల రెడ్డి మండల బూత్ అధ్యక్షులు నా యకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హుజురాబాద్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా-వొడితల ప్రణవ్

### సర్ (SIR)పై బీఎల్ఏలకు అవగాహన సదస్సు

**హుజురాబాద్, జూన్ 13: (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ ఇకపై కాంగ్రెస్ పార్టీకి బలమైన కోటగా మారిందని, భవిష్యత్తులో జరిగే ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రతాపసాయి గార్డెన్‌లో సర్ (ా×=) అంశంపై బూత్ లెవల్ ఏజెంట్లకు (దీూాలు) అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, బైఎలక్షన్ అనంతరం హుజురాబాద్ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా ఉన్న సమయంలో పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ అభివృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని విమర్శించారు. హుజురాబాద్ మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుందని, సర్పంచ్ స్థానాలు, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. రైతుల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, జమ్మికుంట మార్కెట్‌లో లక్ష క్వింటాళ్లకు పైగా మొక్కజొన్న కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతులను నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ అమలు చేసి రైతులకు ఊరట కల్పించిందని పేర్కొన్నారు. దళిత బంధు అమలులో కూడా గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. సర్ (SIR) ప్రక్రియలో ఓటర్ల పేర్ల చేర్పు, తొలగింపు వంటి అంశాలపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



### హరీష్ రావుకు ప్రశ్న

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ముఖ్యంగా హరీష్ రావు ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో హుజురాబాద్‌కు ప్రత్యేక ప్యాకేజ్ ఎందుకు ఇవ్వలేదని ప్రణవ్ ప్రశ్నించారు. ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రొసీడింగ్స్ అమలు చేయడంలో ఎందుకు విఫలమయ్యారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, వైస్ చైర్‌పర్సన్ అంజలి, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు, మండల అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్, సేవాదళ్, సోషల్ మీడియా ఇన్‌చార్జీలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మనబడి-మన బాధ్యత కార్యక్రమం

**ఎల్కతుర్తి జూన్ 13 ( పీపుల్స్ డైరీ ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండలంలో మనబడి మన బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బీజేపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా తీర్చిదిద్ది, విద్యార్థులకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. విద్య ప్రతి చిన్నారి హక్కు అని పాఠశాలకు దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని ప్రతి చిన్నారి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో కూడా నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విద్యార్థుల భవిష్యత్తు సమాజ ప్రగతి ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని అన్నారు. పాఠశాలలు ప్రారంభమైన అనంతరం కూడా ఇంటి వద్ద ఉన్న పిల్లలను గుర్తించి ఒక్క చిన్నారి కూడా విద్యకు దూరం కాకుండా పాఠశాలలో చేర్పించే బాధ్యతను ప్రతి కార్యకర్త ప్రజాప్రతినిధి గ్రామస్థుడు తీసుకోవాలని శ్రీకాంత్ యాదవ్ పిలుపునిచ్చారు. ప్రతి బిడ్డ బడిలోకి ప్రతి గ్రామం విద్యాభివృద్ధి వైపు అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం బీజేపీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడగా ఎర్రగొల్ల శ్రీనివాస్ కంచెర్ల శంకరయ్య జనగాని కిష్టయ్య ముష్క్ వెంకటేష్ ఆడెపు శ్రీవర్ధన్ చీదురాల వెంకటేష్ వార్డ్ మెంబర్ నాంపల్లి మమతా అశోక్ పల్లెపాటి మధుకర్ ఎర్రోళ్ల రాజు జయందర్ చేరాల రంజిత్ మాచర్ల తిరుపతి మాచర్ల శంకర్ నారెడ్ల శంకర్ గన్నబోయిన నాగరాజు సంపత్ రావు, సల్పాల కిరణ్ సింగనాబోయిన రాజు మధు పుట్ట కనకయ్య వేల్పుల శ్రీనివాస్ పోలు నరేష్ అల్లి కుమార్ ఠాకూర్ శామ్ సింగ్ అంబిర్ శ్రీనివాస్ గొర్రె ప్రవీణ్ పంద్రాల రాజయ్య మద్దెబోయిన అనిల్ సాతూరి సురేందర్‌తో పాటు మండల గ్రామ స్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# భీమదేవరపల్లి ప్రభుత్వ పాఠశాలలో 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమం



**భీమదేవరపల్లి జూన్ 13 (పీపుల్స్ డైరీ ) :** భీమదేవరపల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం 'స్వచ్ఛ పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాన్ని, విద్యాసంస్థలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పంతో ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ... విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని, వ్యాధుల బారిన పడకుండా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడాన్ని ఒక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరం ఐలయ్య, వార్డు సభ్యులు సదానందం, పోలు అశోక్, వెంకటేశ్వర్లు, శ్యామ్ లు పాల్గొని శ్రమదానం చేశారు. వారితో పాటు గ్రామ పెద్దలు చేరాల తిరుపతి, శివసారపు రవిందర్, శ్రీకాంత్, వరుణాకర్, సతీష్, అజయ్, సంపత్, కరుణాకర్, మహేష్,పాఠశాల సిబ్బంది, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు.

# స్తంభం వేశారు.. కనెక్షన్ మరిచారు!

### కాళీ స్తంబానికి ఐదు ఏండ్లు..పట్టించుకోని విద్యుత్ శాఖ..



**రేగొండ జూన్ 13 పీపుల్స్ డైరీ :**పిల్లికి చెలగాటం.. ఎలుకకు ప్రాణసంకటం అన్న చందంలా తయారైంది విద్యుత్ అధికారుల తీరు. ప్రభుత్వం 24 గంటల అంతరాయం లేకుండా ఉచిత విద్యుత్ ఇస్తున్నా దాన్ని వినియోగించుకోలేని ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ. నాలుగవ వార్డ్ లో ఐదు సంవత్సరాల క్రితం స్తంబాన్ని వేశారు. కానీ రోజులు గడుస్తున్న సంవత్సరాలు మారుతున్నా కలెక్షన్ ఇచ్చేది లేదు బుగ్గలు వెలిగేది లేదు ఐదు ఏండ్ల క్రితం నాలుగవ వార్డ్ లో స్తంబాన్ని అ వార్డులో ఉండే కుటంబాలకు విద్యుత్ అంతరాయం కలగకుండా ఉండాలని మాజీ సర్పంచ్ బండారి కవిత దేవేందర్ విద్యుత్ అధికారులతో మాట్లాడి స్తంబాన్ని నిలబెట్టారు. కానీ విద్యుత్ అధికారులు మాత్రం కలెక్షన్ ఇవ్వడం మరిచారు. వర్షాకాలం మొదలైంది ఈదురు గాలులు అదిక వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి వర్షాలకు ఇళ్లలో విద్యుత్ సరిగ్గ రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ఆ స్తంబానికి కలెక్షన్ ఇచ్చేలా చూడాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు..

# భారీ వర్షాల వేళ విద్యుత్ భద్రతపై విద్యుత్ శాఖ హెచ్చరిక

**మెడ్చల్, జూన్ 13(పీపుల్స్ డైరీ):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, బలమైన గాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెడ్చల్ టౌన్ విద్యుత్ శాఖ సూచించింది. వర్షాల కారణంగా విద్యుత్ ప్రమాదాల ముప్పు పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ విద్యుత్ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు కోరారు. వర్షపు నీటిలో ఉన్న విద్యుత్ తీగలు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్లపై లేదా చెట్లపై పడిపోయిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదని, వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఇళ్లలోకి వర్షపు నీరు చేరిన సందర్భాల్లో ముందుగా మెయిన్ స్విచ్‌ను ఆఫ్ చేయాలని, తడి చేతులతో ఎలాంటి విద్యుత్ పరికరాలను ఉపయోగించరాదని హెచ్చరించారు. బలమైన గాలుల కారణంగా చెట్లు లేదా కొమ్మలు విద్యుత్ లైన్లపై పడే అవకాశం ఉన్నందున విద్యుత్ లైన్ల సమీపంలో నిలబడకూడదని సూచించారు. పిల్లలను విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాల వద్ద ఆడనివ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ షాక్‌లు లేదా ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే అత్యవసర సేవలకు, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల సహకారంతోనే విద్యుత్ ప్రమాదాలను నివారించగలమని, భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చని మెడ్చల్ టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ పేర్కొన్నారు. "విద్యుత్ భద్రత -- మనందరి బాధ్యత" అని విద్యుత్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# వర్షంలోనూ విధుల్లో విద్యుత్ సిబ్బంది.. గుర్తింపు మాత్రం కరువు



**మేడ్చల్ జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ ప్రాంతంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి పలుచోట్ల చెట్లు విరిగిపడి విద్యుత్ తీగలపై పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే విద్యుత్ శాఖ కార్మికులు మాత్రం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రాత్రి నుంచే రంగంలోకి దిగి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమయ్యారు. చీకట్లో, వర్షంలో, ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తూ దెబ్బతిన్న విద్యుత్ లైన్లను మరమ్మతు చేయడం, విరిగిపోయిన చెట్లను తొలగించడం, విద్యుత్ సరఫరాను తిరిగి అందుబాటులోకి తీసుకురావడం కోసం వారు నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. అయితే ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పనిచేస్తున్న విద్యుత్ కార్మికులకు తగిన గుర్తింపు, ప్రశంసలు దక్కడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు మాత్రమే వారి సేవలు గుర్తుకు వస్తాయని, కానీ సమస్య పరిష్కారమైన తర్వాత వారి కృషిని చాలామంది మర్చిపోతారని పేర్కొంటున్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు వెలుగులు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న విద్యుత్ సిబ్బంది సేవలను గుర్తించి అభినందించాలని స్థానికులు కోరుతున్నారు. వారి అంకితభావం, కష్టనష్టాలను ప్రభుత్వం, అధికారులు మరియు ప్రజలు గుర్తించి తగిన ప్రోత్సాహం అందించాలని అభిప్రాయపడుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛ పాఠశాలగా మార్చినా బండి సంజయ్



**జమ్మికుంట. జూన్ 13పీపుల్స్ డైరీ :** నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ అన్న సేవ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను శుభ్రం చేయాలనే పిలుపు మేరకు, ఈరోజు జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలను క్లాస్ రూమ్ లను నీటితో కడిగి, బయట చెత్తను తొలగించి పట్టణంలోని పది పాఠశాలలను శుభ్రం చేయడం జరిగిందని జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు తెలిపారు, అందులో భాగంగా ప్రతి స్కూల్ కి ఒక ఇంచార్జీ నియమించి స్వచ్ఛా పాఠశాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా, పట్టణ పధాదికారులు, బూత్ అధ్యక్షులకు, సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు, నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, వారిని ప్రోత్సహించేందుకు గత సంవత్సరం పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 20 వేల సైకిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు, ఈసంవత్సరం ఒకే విడతలో ఇరువై వేల సైకిల్స్ పంపిణీ చేయనున్నట్లు కేంద్ర మంత్రి సంజయ్ అన్న తెలిపారని, శుభ్రమైన వాతావరణంలో పిల్లలు చదువుకునే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు, ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, కొలకాని రాజకుమారి, గుర్రం కావ్య పరుశురాం, తుర్పాటి చందన శంకర్, జీడి మల్లేష్, టంగుటూరి రాజ్ కుమార్, పట్టణ ప్రధానకార్యదర్శులు కైలాసకొటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఉపాధ్యక్షులు అడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, కేస స్వరూప, అప్పం మదు, కొండ్లే నగేష్, గంగాభవాని, ఆకుల పోచయ్య, బూత్ అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలంలో అగ్ని మంటలు చెలరేగి రైతుల విద్యుత్ మోటార్లు విద్యుత్ వైర్లు పైపులు దగ్ధం



**వీణవంక జూన్ 13( పీపుల్స్ డైరీ) :** మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం రోజున ఊరు చివరిలో వ్యవసాయ పొలంలో అగ్ని మంటలు చెలరేగడంతో మంటలు గమనించిన పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు తాళ్లపల్లి రాజు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా స్పందించిన అగ్నిమాపక సిబ్బంది గ్రామంలోని ఇండ్ల దగ్గర చెలరేగిన మంటలను అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ తో మంటలు వ్యాపిస్తూ వ్యవసాయ వృత్తిని నమ్ముకున్న రైతులు తాళ్లపెల్లి రాజు చేపూరి సమ్మయ్య బండారి శ్రీనివాస్ రైతులకు సంబంధించిన విద్యుత్ మోటార్లు పైపులు విద్యుత్ వైర్లు చెలరేగిన మంటలకు కాలి బూడిది అయ్యాయని రైతులు తెలిపారు. రైతులకు సంబంధించిన అధికారులు సహాయం అందించాలని గ్రామ ప్రజలు కోరారు.

## డ్రగ్స్‌కు దూరంగా ఉండండి.. జీవితాన్ని కాపాడుకోండి



**మేడ్చల్ జూన్ 13(పీపుల్స్ డైరీ) :** కీసరలో వినూత్న అవగాహన కార్యక్రమం రోడ్డు భద్రతపై సందేశం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసర పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం జెడ్పీహెచ్ఎస్ గోరంట్ల పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు మరియు పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక పరమైన అనేక అనర్థాలు సంభవిస్తాయని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా జీవితంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని, ప్రణాళికాబద్ధంగా కష్టపడి సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. రోడ్డు భద్రత పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చన్నారు. "నో డ్రగ్స్ -- సేవ్ లైఫ్" అనే నినాదంతో కరపత్రాలు పంపిణీ చేస్తూ, ఫ్లెక్సీలు మరియు మైక్ సెట్ ద్వారా ప్రజలకు, యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కీసర పోలీస్ స్టేషన్ సిబ్బంది, యువత, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మత్తు పదార్థాల నిర్మూలనతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

## సోమవారం నుండి మన పాఠశాల 2026- 2027 విద్యా సంవత్సరం ప్రారంభం

- బాలుర సాంఘిక సంక్షేమ నివాస పాఠశాలమరియు కళాశాల సోమవారం పాఠశాల పునః ప్రారంభం....



**ధర్మసాగర్,జూన్ 13,( పీపుల్స్ డైరీ):** సోమవారం నుండి మన పాఠశాల 2026 నుండి 2027 విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. విద్యార్థులందరూ మీ కుటుంబ సభ్యులు మరియు బంధువులతో కలిసి వేసవి సెలవులను ఆస్వాదించారు. తల్లిదండ్రులుగా, సోమవారం పాఠశాల పునఃప్రారంభం రోజున మీ పిల్లలను పాఠశాలకు పంపించాల్సిన గొప్ప బాధ్యత మీపై ఉంది. ఇంటర్మీడియట్ విద్యార్థులు క్యాంపస్‌లో ఉన్నారు, వారి తరగతులు జరుగుతున్నాయి. పాలు, గుడ్లు, పండ్లు మరియు వివిధ రకాల అల్పాహారాలు, చిరుతిళ్ల వంటి మెనూ చార్ట్‌తో మెస్ కొనసాగుతుంది. చాలా మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు. కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రుల మాట వినరు. తిరిగి తెరిచే రోజున విద్యార్థులు రావడం లేదని వారు చెబుతున్నారు. ఉత్తమ తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యాపరమైన విజయాలు సాధించే ఆసక్తి మరియు లక్షణాలను అందించి పంపిస్తారు. వేడుకలు, కార్యక్రమాలు మరియు పండుగలు అనేవి తాత్కాలిక వినోదాలు. ఈ విద్యా సంవత్సరానికి కావలసిన పాఠ్యపుస్తకాలు క్యాంపస్‌లో సిద్ధంగా ఉన్నాయి. రంగులతో మన మొత్తం క్యాంపస్ సుందరీకరణ , వసతి గృహాలు మరియు స్నానాల గదులకు కొత్త తలుపులు, విద్యుదీకరణ భాగంలో రీవైరింగ్ చేసి, కొత్త స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు మరియు ట్యూబ్ లైట్లను అమర్చడం జరిగింది. గోడలు మరియు ఫ్లోరింగ్ పనులు జరుగుతున్నాయి. ఐదవ తరగతి ప్రవేశాలు పూర్తయ్యాయి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు యాభై శాతం పూర్తయ్యాయి. ఈ సంవత్సరం మన క్యాంపస్‌లో సైన్స్ కోర్సులు మరియు కంప్యూటర్ సైన్స్ వృత్తి విద్యా కోర్సులు అందుబాటులో ఉన్నాయి. తల్లిదండ్రులందరూ పాఠశాల పునఃప్రారంభమయ్యే సోమవారం రోజున మీ పిల్లలతో కలిసి మన పాఠశాల ప్రాంగణాన్ని సందర్శిం చడానికి సిద్ధంగా ఉండాలి . హైదరాబాద్ ప్రధాన కార్యాలయ అధికారుల ఆదేశాల మేరకు సంస్థాగత సూచనలను పాటిస్తూ, పాఠశాల తిరిగి తెరిచే రోజున ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా తమ పిల్లలను పంపే తల్లిదండ్రులను మేము గౌరవిస్తాము మరియు వారికి ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఇస్తాము. మేము మంచి ఆశలతో మరియు దైవ ఆశీస్సులతో 2026-2027 కొత్త విద్యా సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నాము. ప్రిన్సిపాల్ మడికొండ, వర్ధన్నపేట.

## మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రిలో సమస్యలపై సీపీఎం నాయకుల ఆందోళన

- వైద్య సదుపాయాల కల్పన, డాక్టర్ల నియామకాలు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్



**మేడ్చల్ జూన్ 13(పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ ప్రభుత్వ ఆస్పత్రిని సీపీఎం నాయకులు శనివారం సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏ. అశోక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం వల్లే రోగుల సంఖ్య తగ్గుతోందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని అవసరమైన సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. బదిలీ అయిన వైద్యుల స్థానాల్లో కొత్త నియామకాలు చేపట్ట కపోవడం వల్ల వైద్య సేవలు దెబ్బతింటున్నాయని, ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో భయాందోళనలు నెలకొనే పరిస్థితిని ప్రభుత్వం సృష్టిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ వైద్యరంగాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరిస్తోం దని ఆరోపించారు. సీపీఎం మేడ్చల్ మండల కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ, ఆస్పత్రి ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న 50 పడకల నూతన భవన పనులు ఇప్పటికీ పూర్తి కాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకు రావాలని కోరారు. పనులు ఆలస్యం చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు పెండింగ్ బిల్లులను చెల్లించి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, ఆస్పత్రిలో పోస్టుమార్టం సదుపాయం లేకపోవడంతో ప్రజలు గాంధీ ఆస్పత్రికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, దీనివల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. కొత్త భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అవసరమైన అన్ని వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ వైద్యరంగాన్ని బలహీనపర్చే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, తగిన నిధులు, పరికరాలు, సిబ్బందిని అందించకుండా నిర్లక్ష్యం చేస్తోందని సీపీఎం నాయకులు మండిపడ్డారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మేడ్చల్ మండల నాయకులు రమేష్, నర్సింగ్రావు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.


## నూతన పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

**టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్**



**హుజురాబాద్, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఈహెచ్ఎస్ (జునా) అమలుపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో పాటు నూతన పీఆర్సీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్ చేశారు. శనివారం హుజు రాబాద్ పట్టణంలోని టాప్రా కార్యాలయంలో యూనిట్ అధ్యక్షుడు భారత్ ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యవర్గ సమా వేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ, ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పథకానికి సంబంధించి స్పష్టమైన విధివిధానాలు ప్రకటిం చకుండానే ముందస్తుగా నిధుల మినహా యింపులు చేపట్టడం సరికాద న్నారు. సాధార ణంగా డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారులు నిర్వహించాల్సిన ప్రక్రియను ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండానే ఫైనాన్స్ అధికారులు చేపట్టడం చట్టబద్ధతపై అనుమానాలు కలిగిస్తోందని అన్నారు. ఈహెచ్ఎస్ అమలుపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిన తర్వాతే నిధుల మినహాయింపులు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీతో జరిగిన చర్చల్లో నెలరోజుల్లో పీఆర్సీ నివేదికను తెప్పించి అమలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి కనిపించకపోవడం ఆందోళన కరమన్నారు జూలై 2023 నుంచి అమలులోకి రావాల్సిన నూతన పీఆర్సీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను విడుదల చేయాలని, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులన్నింటికీ నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో టాప్రా హుజురాబాద్ యూనిట్ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, కార్యవర్గ సభ్యులు బొంగోని వెంకటయ్య, తాటిపాముల కనకయ్య, దొంత హరికిషన్, గూడూరు స్వామిరెడ్డి, గాదర్ల బుచ్చిరాజం, శబ్దప్రకాశ్, నల్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో వీధి కుక్కల బెడద.. భయాందోళనలో ప్రజలు







- చిన్నారుల భద్రతపై పెరుగుతున్న ఆందోళన కుక్క దాడిలో ఆరేళ్ల బాలికకు గాయాలు అధికారుల చర్యలపై ప్రశ్నలు

**మేడ్చల్, జూన్ 12(పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ పట్టణంలో వీధి కుక్కల సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇటీవల బాలాజీ నగర్ రోడ్డు నెం. 8లో ఆడుకుంటున్న ఆరేళ్ల చిన్నారి అక్షరపై వీధి కుక్క దాడి చేయడం స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఈ ఘటనలో చిన్నారితో పాటు మరో ఇద్దరు గాయపడినట్లు సమాచారం. దీంతో వీధి కుక్కల నియంత్రణపై అధికారుల చర్యలు ఎంతవరకు ఫలిస్తున్నాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కాలనీల్లో పెరుగుతున్న కుక్కల సంఖ్య మేడ్చల్ పట్టణంలోని అనేక కాలనీల్లో వీధి కుక్కల సంఖ్య గణనీయంగా పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా ఖాళీ ప్రదేశాలు, చెత్త కుప్పలు, కాలనీల వీధుల్లో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, సాయంత్రం వేళల్లో బయటకు వచ్చే చిన్నారులు, వృద్ధులు భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### చిన్నారులపై పెరుగుతున్న ముప్పు

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకున్న కుక్కల దాడుల ఘటనలు ప్రజలను కలవరపెడుతున్నాయి. అలాంటి సమయంలో మేడ్చల్‌లో జరిగిన తాజా ఘటన తల్లిదండ్రుల్లో మరింత ఆందోళన పెంచింది. పిల్లలను బయట ఆడుకోవడానికి పంపాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. ఒకవైపు వేసవి సెలవులు, మరోవైపు పాఠశాలల ప్రారంభం నేపథ్యంలో చిన్నారుల భద్రత ప్రధాన అంశంగా మారింది. జంతు సంక్షేమం ప్రజా భద్రత మధ్య సమతుల్యత అవసరం వీధి కుక్కల సమస్యను కేవలం తరలింపు చర్యలతో పరిష్కరించడం సాధ్యం కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జంతు సంక్షేమ నిబంధనలను పాటిస్తూ స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా మాత్రమే కుక్కల జనాభాను నియంత్రించవచ్చని సూచిస్తున్నారు. అదే సమయంలో ప్రజల భద్రతకు ఎటువంటి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ప్రజల డిమాండ్లు స్థానికులు పలు డిమాండ్లు ముందుకు తెస్తున్నారు. వీధి కుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమాలను వేగవంతం చేయాలి.

### రేబీస్ వ్యాక్సినేషన్‌ను విస్తృతంగా చేపట్టాలి.

కుక్కల సంచారం అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి. చెత్త నిర్వహణ వ్యవస్థను మెరుగుపరచాలి. అత్యవసర ఫిర్యాదుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి. అధికారుల స్పందన కోసం ఎదురుచూపు మేడ్చల్‌లో వీధి కుక్కల బెడదపై ప్రజల నుంచి వరుసగా ఫిర్యాదులు వస్తున్నప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మరింత సమర్థవంతమైన చర్యలు అవసరమని స్థానికులు అంటున్నారు. చిన్నారుల భద్రతకు ముప్పుగా మారుతున్న ఈ సమస్యపై సంబంధిత అధికారులు ఎంత త్వరగా స్పందిస్తారోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వీధి కుక్కల సమస్య ఇప్పుడు కేవలం జంతు నియంత్రణ అంశం మాత్రమే కాదు.. ప్రజల భద్రత, చిన్నారుల రక్షణకు సంబంధించిన అత్యంత కీలకమైన సామాజిక సమస్యగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# నమ్మిన 'బంటు' కుప్పకూలింది!

- జోర్హాట్ విమాన ప్రమాదంలో ఐదుగురు సిబ్బంది మృతి..
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన వాయుసేన
- అమరులైన వారిలో స్క్వాడ్రన్ లీడర్ ప్రశాంత్ సింగ్ సహా ఐదుగురు జవాన్లు
- ప్రమాదంపై దర్యాప్తునకు ఆదేశించిన వాయుసేన అధికారులు

పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : అస్సాంలోని అత్యంత ముఖ్యమైన సైనిక క్షేత్రం 'జోర్హాట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్'లో శనివారం (జూన్ 13, 2026) భారీ ప్రమాదం జరిగింది. భారత వైమానిక దళానికి (ఏఐఎఫ్) చెందిన ఏఎన్-32 రవాణా విమానం ల్యాండ్ అవుతున్న సమయంలో రన్‌వే పరిసరాల్లోనే అదుపుతప్పి కుప్పకూలింది. ప్రమాదం జరిగిన వెంటనే విమానంలో తీవ్రమైన మంటలు చెలరేగి, నలుమూలలా వ్యాపించాయి. విమాన ప్రమాదంలో ఐదుగురు మృతి చెందినట్లు, మరొకరికి తీవ్ర గాయాలైనట్లు జాతీయ మీడియా వెల్లడించింది. మృతుల్లో ఇద్దరు అధికారులు, ముగ్గురు సిబ్బంది ఉన్నట్లు పేర్కొంది.

ఈ ప్రమాద వార్త తెలియగానే జోర్హాట్ ఎయిర్‌బేస్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వాయుసేనకు చెందిన ప్రత్యేక అగ్నిమాపక బృందాలు రంగంలోకి దిగి గంటల తరబడి పోరాడి మంటలను అదుపులోకి తెచ్చాయి. ప్రమాద తీవ్రత దృష్ట్యా వైమానిక దళం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది.

**వాయుసేన నమ్మిన బంటు.. ఈ ఏఎన్-32!**

రక్షణ రంగంలో ఈ ఏఎన్-32 (ఒాచీ-32) ట్విన్ ఇంజిన్ విమానానికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. సోవియట్ యూనియన్ కాలంలో తయారైన ఈ విమానాన్ని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రవాణా విభాగానికి 'ప్రధాన గుర్రం' లాగా భావిస్తారు. కొండ ప్రాంతాలు, విపరీతమైన వేడి వాతావరణంలో కూడా ఇది సులభంగా దూసుకుపోగలదు. మన దేశంలోని క్లిష్టమైన ఉత్తర సరిహద్దులు, ఈశాన్య రాష్ట్రాల్లోని పర్వత లోయల్లో రక్షణ సామాగ్రిని చేరవేయడానికి వాయుసేన దీన్నే ఎక్కువగా నమ్ముకుంటుంది. ప్రస్తుతం భారత్ వద్ద ఇలాంటివి దాదాపు 100 విమానాలు ఉన్నాయి. ఇది సుమారు 7.5 టన్నుల బరువున్న సరుకును లేదా 50 మంది సైనికులను, అత్యవసర సమయాల్లో దూకే 42 మంది పారాట్రూపర్లను మోసుకెళ్లగలదు. రహదారులు లేని మారుమూల సరిహద్దు గూడేలకు రేషన్, ఆయుధాలు అందించడంలో ఈ విమానాల పాత్ర చాలా కీలకం.

**అమరులైన ఐఏఎఫ్ అధికారులు వీరే..!**

దేశ సేవలో అత్యున్నత త్యాగం చేసిన తమ సిబ్బంది వివరాలను భారత వైమానిక దళం అత్యంత విచారంతో ప్రకటించింది. అమరులైన వారిలో స్క్వాడ్రన్ లీడర్ ప్రశాంత్ సింగ్, ఫ్లైట్ లెఫ్టినెంట్ శుభమ్ కుమార్, సర్జెంట్ జితేంద్ర శర్మ, అగ్నివీర్‌వాయు ఖేమారామ్ కుమావత్, అగ్నివీర్‌వాయు డానిష్ ఆలమ్ ఉన్నారు. అయితే విధి నిర్వహణలో అత్యున్నత త్యాగం చేసిన ఈ వీరుల మరణం పట్ల వాయుసేన తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. శోకసముద్రంలో మునిగిపోయిన వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. ఈ కష్ట సమయంలో వైమానిక దళం సదరు కుటుంబాలకు అండగా నిలుస్తుందని స్పష్టం చేసింది.

**జోర్హాట్ స్థావరానికి ఉన్న 'విషాద చరిత్ర'**

అస్సాంలోని జోర్హాట్ ఎయిర్ బేస్‌కు వైమానిక ప్రమాదాలతో ఒక సుదీర్ఘమైన, బాధాకరమైన చరిత్ర ఉంది. గతంలో 2019 లో కూడా ఇదే తరహా ఏఎన్-32 విమానం ఇక్కడి నుంచే బయలుదేరి ఘోర ప్రమాదానికి గురైంది. జోర్హాట్ నుండి అరుణాచల్ ప్రదేశ్‌లోని మెచుకా రక్షణ కేంద్రానికి వెళ్తుండగా.. గాల్లోకి ఎగిరిన 33 నిమిషాలకే రాడార్ల నుంచి అదృశ్యమయింది. వారం రోజుల పాటు ఆర్మీ జరిపిన గాలింపు తర్వాత అరుణాచల్ ప్రదేశ్‌లోని పారి కొండల్లో 12 వేల అడుగుల ఎత్తులో దాని శకలాలు దొరికాయి. ఆ ప్రమాదంలో విమానంలో ఉన్న 13 మంది సైనికులు దుర్మరణం పాలయ్యారు.

**కొన్ని నెలల ముందే కూలిన సుఖోయ్ ఫైటర్ జెట్**

తాజా ప్రమాదానికి కొన్ని నెలల ముందే, అంటే 2026 మార్చి 5వ తేదీన అస్సాంలోనే మరో ప్రతిష్టాత్మక యుద్ధ విమానం ప్రమాదానికి గురైంది. జోర్హాట్ ఎయిర్ ఫోర్స్ స్థావరం నుంచే నైట్ ట్రైనింగ్ కోసం ఇద్దరు పైలట్లతో బయలుదేరిన 'సుఖోయ్ సూ-30ఎంకేఐ' (ాబ-30వీఖ×) ఫైటర్ జెట్ కార్బీ ఆంగ్లాంగ్ జిల్లాలోని కొండ ప్రాంతాల్లో కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రతిభావంతులైన వాయుసేన పైలట్లు ప్రాణాలు కోల్పోయారు.

సరిహద్దు రాష్ట్రమైన అస్సాంలో వాతావరణం చాలా వేగంగా మారిపోతుంటుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో వాయుసేన పైలట్లు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ వరుస ప్రమాదాల వెనుక సాంకేతిక లోపాలు ఉన్నాయా లేక వాతావరణ ప్రతికూలత కారణమా అనే కోణంలో రక్షణ శాఖ నిపుణులు అధ్యయనం చేస్తున్నారు. తాజాగా జరిగిన ఏఎన్-32 ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# సంగ వెంకట్రాజంను అభినందించిన మేర ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్



**పీపుల్స్‌డైరీ-వరంగల్ :** తెలంగాణ మేర కార్పొరేషన్ ఏర్పాటు కోసం క్రియాశీలకంగా వ్యవహరించి, మేర కుల చరిత్రలో చారిత్రక ఘట్టానికి నాంది పలికిన మేర కార్పొరేషన్ తొలి రాష్ట్ర చైర్మన్, వరంగల్ వాసి సంగ వెంకట్రాజంని శనివారం తన నివాసంలో మేర ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపింది. మేర సమాజ అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడిన బృంద సభ్యులు, తెలంగాణ మేర కార్పొరేషన్ ఏర్పాటు సాకారానికి కీలక పాత్ర పోషించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మేర సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేర ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గూడూరు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కీర్తి యాదగిరి, కోశాధికారి సంగ విజయబాబు, కార్యవర్గ సభ్యులు ఓదెల నరేందర్, రాయబారం రాజేంద్రప్రసాద్, వోడపల్లి విజయ్ కుమార్, బుర్ర వెంకటరమణ, బోల్కొండ రాంమూర్తి, కీర్తి రాంబాబు పాల్గొన్నారు.

# రోడ్లపై దయచేసి ఇలా చేయకండి

(మొదటి పేజీ తరువాయి)

తెలియదు కానీ అత్యంత ప్రమాదకరమైన రీతిలో చేసిన ఈ నిర్వాకంపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ ట్విట్టర్ ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'ఆత్రం ఎక్కువైతే ప్రాణం మీదికి వస్తుంది' అనే పాత సామెతను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వాహనదారుడి ఏకాగ్రత ఒక్క క్షణం తప్పినా.. అది కేవలం సదరు వాహనదారుడి ప్రాణాలకే కాకుండా పక్కన వెళ్లే ఇతర అమాయక ప్రయాణికుల భద్రతకు కూడా పెను ముప్పని ఆయన హెచ్చరించారు. ఏ పనికైనా ఒక పద్ధతి, సమయం ఉంటాయని, కానీ ప్రాణాలను పణంగా పెట్టి ఇలా వర్క్ ఫ్రమ్ బైక్ చేయడం చూస్తుంటే సామెతలు అక్షరాలా నిజమనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కడుపు నింపుకోవడానికి చేసే ఉద్యోగం, కడతేర్చేలా ఉండకూడదని ఉద్యోగులకు హితవు పలికారు.



కార్పొరేట్ కంపెనీలలో డెడ్‌లైన్లు, విపరీతమైన పని ఒత్తిళ్లు ఉన్నాయనే సాకుతో ఇలాంటి పిచ్చి పనులకు పాల్పడటం ముమ్మాటికీ నేరమేనని సజ్జనార్ పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ తరహా దృశ్యాలు యువతను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయన్నారు. దయచేసి బైక్‌లపై లేదా కార్లలో ప్రయాణించేటప్పుడు ల్యాప్‌టాప్‌లు ఓపెన్ చేయడం, ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని ఫోన్లు మాట్లాడటం వంటి పనులు పూర్తిగా మానేయాలని పిలుపునిచ్చారు. 'మీరు క్షేమంగా ఇళ్లకు తిరిగి వస్తారని మీ కోసం ఇంట్లో మీ కుటుంబ సభ్యులు, పిల్లలు ఎంతో ఆశగా ఎదురుచూస్తుంటారు. దాన్ని గుర్తుంచుకొని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి' అని సజ్జనార్ సూచించారు. ఈ వీడియో చూసిన నెటిజన్లు సైతం సదరు బైకర్‌పై ట్రాఫిక్ పోలీసులు కఠినమైన జరిమానాలు విధించాలని డిమాండ్ చేస్తున్నారు.



# స్పోర్ట్స్ కరాటే-డో అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా కౌటిల్ రెడ్డి ఎన్నిక..

పీపుల్స్‌డైరీ-హనుమకొండ : స్పోర్ట్స్ కరాటే-డో అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా మారంరెడ్డి కౌటిల్ రెడ్డి.. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆ సంఘం గౌరవ అధ్యక్షులు నాయిని సదానందం శనివారం తెలిపారు. హనుమకొండలోని ఆర్ ఈసీ సమీపంలోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో సంఘం సమావేశం జిల్లా సీనియర్ కరాటే మాస్టర్ పాపయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ట్రేజరర్ గా నాగమహేష్, ఆర్గనైజింగ్ సెక్రటేరిగా భరత్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ గా దుర్గప్రసాద్, సలీంపాషా, చీఫ్ అడ్వైజర్ గా గౌతమ్ సందీప్ తదితరులతో కూడిన నూతన కమిటీని అధ్యక్షులు నాయిని సదానందం తెలిపారు. తమ నియామకానికి సహకరించిన వారి నమ్మకాన్ని నిలబెడతామని తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహాయ సహకారాలతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కరాటే మాస్టర్ ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు...

# మాజీ ఆర్.టి.ఐ కమిషనర్ శంకర్ నాయక్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ స్టేట్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం డిమాండ్**

**సింగరేణి (కారేపల్లి) జూన్ 13 (పీపుల్స్ డైరీ):** ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పచ్చిపాల భద్రయ్యకు చెందిన భూమిని ఆక్రమించేందుకు మాజీ ఆర్.టి.ఐ కమిషనర్ గుగులోతు శంకర్ నాయక్ ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ప్రజాసంఘాల నాయకులు తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం పేర్కొన్నారు. మరిపెడ బంగ్లా, బావోజి గూడెం, బోజ్యా తండాకు చెందిన మాజీ ఆర్టిఐ కమిషనర్ గుగులోతు శంకర్ నాయక్ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్టిఐ కమిషనర్ గా నామినేటెడ్ పదవి పొంది ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలో ఇక్కడ నివాసముంటున్నట్లు ఆధారాలు సృష్టించుకుని, కుటుంబ సభ్యుల పేర్లపై, బినామీల పేర్లపై, శంకర్ నాయక్ పేరుపై పక్క హద్దు రైతుల కొంత భూమిని కొనుగోలు చేసినట్లు చేసి తన బౌండరీ చుట్టూ ఉన్న కొన్ని ఎకరాల భూములను ఆక్రమించి, పామాయిల్ తోటలు నాటి, నిరుపేదల భూములు సైతం ఆక్రమించుకోవడం కోసం భూధందా సాగిస్తూ భూములను ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. నిరుపేదలైన చదువురాని పేద రైతుల భూములను ఆక్రమిస్తూ, ఆర్టిఐ హోదాను అడ్డుపెట్టుకొని ఎన్నో అక్రమాలకు పాల్పడుతూ, నిరుపేదల పై ఎన్నో అక్రమ కేసులు బనాయిస్తూ కోట్ల రూపాయల దావాలు వేస్తూ చట్టాలలో లుసుగులు తెలుసుకున్న మాజీ కమిషనర్ ఉన్నతమైన హోదాలో ఉంటూ, నిరుపేద రైతులను సైతం పట్టిపీడిస్తూ.. ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలోకి చొరబడి ఇక్కడ రికార్డుల పరంగా ఉన్న భూములను సైతం తన అంగ, ఆర్థిక, రాజకీయ బలంతో, కుల సంఘాలను ఉసిగొలుపుతూ రెచ్చగొడుతూ పేద రైతుల భూములలో ఆక్రమించడమే కాకుండా ఆ భూములలో రాత్రికి రాత్రులు చొరబడి దేవుళ్ళ ఫోటోలు, విగ్రహాలు నిర్మిస్తూ ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న ఎస్టీ కుల సంఘాలకు కూడా తెలియకుండా రాత్రికి రాత్రి సేవాలాల్ దేవుని విగ్రహాన్ని ప్రతిష్టించి.. దేవుడు వెలిశాడు అంటూ కోర్టులను తప్పుదోవ పట్టించడం కొరకు ఫోటోలు సేకరించి, ఆ భూమిలో నేనే సాగులో ఉన్నానని చూపించడం కోసం రోజుకొక దేవుణ్ణి పెడుతూ ఫోటోలు సేకరిస్తూ పోలీస్ యంత్రాంగాన్ని, కోర్టులను, రెవెన్యూ అధికారులను ఎన్నో ఇబ్బందుల గురిచేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూన్నారు. హోదా లో ఉన్న అధికారులను సైతం.. గతంలో కలెక్టర్లని, ఆర్డీవోలని, పోలీసులని, రెవెన్యూ అధికారులను ఎస్సీ, ఎస్టి కమిషన్ను అడ్డం పెట్టుకొని ఢిల్లీ చుట్టూ మూడు నాలుగు సార్లు తిప్పి అధికారులను ఆర్థికంగా నష్టపరిచిన చరిత్ర కూడా శంకర్ నాయక్ పై ఉంది.. అధికారులను సైతం వదలకుండా ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తూ ఇప్పుడు ప్రజా సమస్యలపై పోరాడే "పీపుల్స్ డైరీ" దినపత్రికపై ఐదు కోట్ల పరువు నష్టా దావా వేయడం వెనుక అంతర్యం ఏమిటి..?అతనికి ఉన్న చదువు విజ్ఞానాన్ని అంగ, ఆర్థిక, రాజకీయ బలాన్ని, కుల



బలాన్ని అన్ని అడ్డుపెట్టుకొని తనకు అనుకూలమైన ఎస్సీ, ఎస్టీ కమిషన్ను, అనుకూల ఎస్టి లాయర్ ద్వారా నోటీసులు పంపించడం, భయభ్రాంతులకు గురిచేసి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. పచ్చిపాల భద్రయ్య గతంలో పురుగుల మందు తాగినప్పుడు గుగులోతు శంకర్ నాయక్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ వైరా క్యాంప్ ఆఫీస్ లో 500ల మంది నాయకులు ప్రజల ముందు భద్రయ్యదే భూమి అని ఒప్పుకొని కూడ రాతపూర్వకంగా రాసి ఇచ్చి, మళ్లీ ఎమ్మెల్యే, రైతుల మాటలను, రికార్డులను అన్ని పక్కనపెట్టి భద్రయ్యపై పోరాటానికి దిగి 15ను అక్రమ కేసులు బనాయించి భద్రయ్యకు మద్దతు ఇచ్చే వారిపై కూడా పెద్ద మనుషులపై కూడా ఎస్సీ ఎస్టీ కేసులు పదుల సంఖ్యలో ఎఫ్ఐఆర్లు నమోదు చేయించి ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే వాస్తవాలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం "పీపుల్స్ డైరీ" దినపత్రిక చేసింది. పచ్చిపాల భద్రయ్యదే భూమి అని రికార్డులన్నీ చూపిస్తూ పత్రిక ముఖంగా, ఎలక్ట్రానిక్ మీడియా ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ భూ వివాదానికి సంబంధించిన అంశాలపై "పీపుల్స్ డైరీ" దినపత్రికలో ప్రచురితమైన కథనాలను ప్రశ్నిస్తూ, పీపుల్స్ డైరీ పత్రిక యాజమాన్యంపై రూ.5 కోట్ల పరువు నష్టం దావా వేయడం సిగ్గుమాలిన చర్యగా ప్రజాసంఘాలు అభివర్ణించాయి.

ప్రజాస్వామ్యంలో మీడియా నాల్గవ స్థంభంలో ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం తమ బాధ్యత అని, అలాంటి కథనాలపై భారీ పరువు నష్టం దావాలతో మీడియాను భయభ్రాంతులకు గురిచేయడం తగదని పేర్కొన్నారు. భూమికి సంబంధించిన రికార్డులను రెవెన్యూ అధికారులు సమగ్రంగా పరిశీలించి, చట్టబద్ధంగా పచ్చిపాల భద్రయ్యకు చెందిన భూమిని ఆయనకు అప్పగించాలని డిమాండ్ చేశాయరు. అదేవిధంగా భూ ఆక్రమణ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఏడుగురు బంగ్లాదేశీయులు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నట్లు తేలింది. వారిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించగా.. వారి దగ్గర ఎలాంటి పాస్‌పోర్టులు, వీసాలు ,ఇతర అధికారిక పత్రాలు లేవని వెల్లడయ్యింది.

వీరంతా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించి వివిధ ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో బయటపడినట్టు పోలీసులు వివరించారు. అక్రమ చొరబాటుదారులను మెదక్ జిల్లా జోగిపేటలోని డిపోర్టేషన్ సెంటర్‌కు పోలీసులు తరలించారు. అక్కడ నుంచి బంగ్లాదేశ్‌కు పంపే ఏర్పాట్లు చేస్తున్నారు. అదుపులోకి తీసుకున్నవారిలో నలుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ఈ ఆపరేషన్‌లో ఎస్‌వోటీ కూకట్‌పల్లి జోన్ పోలీసులు పాల్గొన్నారు.

గతంలోనూ అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకున్న సంఘటనలు ఉన్నాయి. గతేడాది ఆగస్టులో 20 మంది బంగ్లాదేశ్ పౌరులను పట్టుకుని సరిహద్దుల్లోని బీఎస్ఎఫ్ బలగాలకు తెలంగాణ పోలీసులు అప్పగించారు. అంతకు ముందు ఏప్రిల్‌లోనూ అక్రమంగా ప్రవేశించే బంగ్లాదేశీయులకు బర్త్ సర్టిఫికెట్ జారీ కేసులో ఆరుగుర్ని పోలీసులు అరెస్టు చేశారు. ఢాకా నుంచి అక్రమంగా కోల్‌కతా మీదుగా హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డ బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ హసిబుల్ కేసు విచారణలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇద్దరు బంగ్లాదేశ్ పౌరులు సహా ఏడుగుర్ని అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోకి అక్రమంగా వచ్చిన వారిని పోలీసులు గుర్తిస్తున్నారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
ఆదివారం, 14 జూన్ 2026
సంపుటి : 18, సంచిక : 102




## పరమాండ్ల మనస్విత్‌ను అభినందించిన కలెక్టర్

**హన్మకొండ, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి జిల్లా,చిన్నకోడెపాక గ్రామానికి చెందిన పరమాండ్ల స్వరూప, విజయ్ కుమార్ దంపతుల కుమారుడు మనస్విత్,తన అపారమైన పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాడు. నిరుపేద కుటుంబ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఐఐటీలో సీటు సాధించడం ఎంతో స్ఫూర్తిదాయకం. హనుమకొండ సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ప్రాథమిక విద్యను,మడికొండ గురుకుల పాఠశాలలో 9.7 జీపీఏతో పదవ తరగతిని పూర్తి చేసిన మనస్విత్, గోలిదొడ్డి గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి 979 మార్కులతో మెరిశాడు. చదువుపై ఉన్న మక్కువతో జాతీయ స్థాయి జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో విజయం సాధించిన మనస్విత్ ప్రతిభను గుర్తించి హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ స్వయంగా అభినందించారు. ఒక సామాన్య గురుకుల విద్యార్థి అంతర్జాతీయ స్థాయిలో ఐఐటీ సీటు సాధించడం ద్వారా కష్టపడే తత్వం ఉంటే నిరుపేదలు కూడా అసాధ్యాలను సుసాధ్యం చేయగలరని మనస్విత్ నిరూపించాడు. ఈ విజయం చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు, నిరుపేద కుటుంబాలకు ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుందన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరమార్శించిన మాజీ జడ్పీ చైర్మన్



మృతుని కుటుంబాన్ని ఓదారుస్తున్న మాజీ జడ్పీ చైర్మన్ నాగజ్యోతి

**గోవిందరావుపేట, జూన్ 13(పీపుల్స్ డైరీ) :** తాడ్వాయి మండల పరిధి మేడారం గ్రామానికి చెందిన వాళ్లేపు జానకిరామ్ విద్యుత్ విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. శనివారం బాధిత కుటుంబాన్ని ములుగు మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి పరామర్శించి జానకిరామ్‌కు సంతాపం తెలిపి మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈసందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ కష్ట సమయంలో బిఆర్ఎస్ శ్రేణులు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుని కుటుంబానికి తగిన న్యాయం, ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు, నాగజ్యోతి వెంట మాజీ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, మాజీ ట్రస్టుబోర్డు చైర్మన్ కాక లింగయ్య, సీనియర్ నాయకులు సిద్దబోయిన శివరాజ్, గండికోట కోటయ్య, మొక్క, భాస్కర్, పత్తి గోపాల్ రెడ్డి, కాయం ఎల్లయ్య, భూక్య శ్రీను, సతీష్ చారీ, తాడ్వాయి మండల మాజీ యూత్ అధ్యక్షులు కోట సురేష్, కోయిలకుంట్ల ప్రసాద్ చారీ, కొమరం సిద్దు, నల్లమొక్క లక్ష్మిసమ్మయ్య, తదితరులు ఉన్నారు,

## కల కల కోసం కాదు ప్రజల కోసమే



సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ చిత్రపటాన్ని గీసి అందజేస్తున్న అంబాల మురళి

**గోవిందరావుపేట, జూన్ 13(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో 10 రోజుల పాటు జరిగిన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైజ్ఞానిక శిక్షణ తరగతుల సందర్భంగా పసరలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట వీధి బాగోతం సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ చిత్రపటాన్ని గీసి చిత్రలేఖనం కళాకారుల అంబాల మురళి జాన్ వెస్లీకి అందజేశారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ కల కల కోసం కాదు కల ప్రజల కోసమని కార్మిక కర్షలను అనునిత్యం దోపిడీ వర్గాలు దోచుకుంటున్న కవులు కళాకారులు వివిధ రూపాల్లో దోపిడి వర్గాల దోపిడిని ఎత్తి చూపే విధంగా కలలతో,ఆటలతో,పాటలతో విభిన్న రూపాలతో కలపట్టినట్టుగా ప్రజలకు వివిధ రూపాల్లో చూపించే నైపుణ్యం కళాకారులకే దక్కిందని ఆయన కొనియాడారు. రోజురోజుకు దేశంలో జరుగుతున్న అణగారిన ప్రజలపై చాపకిందినీరుల నిత్యవసర వస్తువులపై విపరీతమైన ధరలు పెంచి కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా ప్రజలకు వామపక్షలౌకిక శక్తులు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహించడం జరుగుతుందని, పోరాటాలకు ప్రజలు సంసిద్ధమై దోపిడీ వర్గాల నుండి విముక్తి పొందేందుకు పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు,



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్వర్ణ నరేందర్

## మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### కార్యక్రమాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకుల పిలుపు

**ఏన్కూర్. జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ మాట్లాడుతూ, ఈనెల 15న వైరాలో నిర్వహించనున్న 'ఎస్ఐఆర్' కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, బి ఎల్ ఏజెంట్లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత నిమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణానికి 3.60 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, ఈ కల నెరవేర్చినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఈనెల 16న బురద రాఘవాపురం (బి.ఆర్.పురం) సబ్ స్టేషన్‌కు భూమి పూజతో పాటు, తిమ్మారావుపేటలో ఏడి కార్యాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారని, ఈ కార్యక్రమాలను పార్టీ శ్రేణులన్నీ కలిసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మాలోత్ నరసింహారావు, అజ్మీర సురేష్ నాయక్, నిమ్మల నరేందర్, ప్రసాద్, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల వాటా బీసీలకు వచ్చేదాకా

# కేంద్రంపై ఒత్తిడి పెంచాలి!



బీసీ హక్కుల సాధన సమితి జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న తాటిపాముల వెంకట్రాములు

**మట్టెవాడ, జూన్ 13 (పీపుల్స్ డైరీ):** బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం విద్య ఉద్యోగ స్థానిక సంస్థలలో చట్టసభలలో బడ్జెట్లో వాటా ఇచ్చేందుకు రాబోయే సాధారణ ఎన్నికలలోపు రాజ్యాంగ సవరణ చేసి బిల్లు ఆమోదింప చేసుకునే వరకు బీసీలు విశ్రమించకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. శివనగర్ తమ్మెర భవన్ లో ఓర్సు రాజు అధ్యక్షతన జరిగిన బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి బీసీలకు విద్యా ఉద్యోగ చట్టసభలలో రిజర్వేషన్లు లేకుండా అగ్రవర్ణాల పెట్టుబడిదారీ పాలకులు మోసం చేస్తూనే ఉన్నారన్నారు. ఎస్సీ ఎస్టీలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగ బద్ధంగా రిజర్వేషన్లు అందుతుండగా, బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సుముఖంగా లేవన్నారు. 1992లో బీపీ సింగ్ ప్రభుత్వం మండల కమిషన్ సిఫారసులను అమలు చేయడానికి ముందుకు రాగానే ప్రత్యక్షంగా బిజెపి, పరోక్షంగా కాంగ్రెస్ పార్టీలు బిసి రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ కోర్టులలో కేసులు వేస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలకు తెగబడ్డారన్నారు. మండల కమిషన్ సిఫారసులకు వ్యతిరేకంగా బిజెపి కమాండల్ ఉద్యమాన్ని ముందుకు తెచ్చి బీసీలను ఐక్యం కాకుండా గందరగోల పరిచిందన్నారు.పైగా 2019లో అగ్రవర్ణాల పేదల పేరుతో అగ్రవర్ణాలు అడగకుండానే ఎలాంటి గణన చేయకుండానే పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చి బిజెపి మోడీ ప్రభుత్వం బీసీల వ్యతిరేకతను అగ్రవర్ణాల పక్షపాతిగా రుజువు చేసుకొన్న దన్నారు. జనాభా లెక్కలతో పాటు కుల, జనగణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని అతి కష్టం మీద బిజెపి చెబుతున్నదని, ఈ జనాభా లెక్కలను మళ్లీ పార్లమెంటు ఎన్నికల దాకా సాగదీసి జనాభా లెక్కలలో బీసీల లెక్కలు తేలాయని కానీ సాధారణ ఎన్నికల తర్వాత బిల్లు తీసుకువస్తామని బిజెపి చెప్పే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఇదే నిజమైతే బీసీలకు మరో సారి తీవ్రమైన దగా మోసం అన్యాయం జరుగుతుం దన్నారు. అందుకే రాబోయే సాధారణ ఎన్నికలకు ముందుగానే పార్లమెంటులో బీసీలకు బిల్లు తీసుకురావాలని అందుకోసం బీసీలంతా రాజకీయాల కతీతంగా ఐక్యంగా బీసీ హక్కుల సాధనకు ఉద్యమిం చాలని వెంకట్రాములు అన్నారు. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అన్ని మండలాలలో బీసీ హక్కుల సాధన సమితిని నిర్మాణం చేయడానికి జులై 15వ తేదీ లోపు మండల కమిటీలను నిర్మాణం చేసి ఆగస్టు 23, 24 తేదీలలో నర్సంపేట పట్టణంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా మహాసభను నిర్వహించాలని ప్రతిపాదించగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించిం దన్నారు. ఈ సమావేశంలో గౌరవ అతిథులుగా వరంగల్ జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి షేక్ బాషుమియా, సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్‌లు హాజరై మాట్లాడగా జిల్లా సమితి నాయకులు ఆరెల్లి ప్రభాకర్, చంద్రశేఖర్, జగదీష్, బొడ్డుపల్లి సాయిలు, మౌటమ్ కుమారస్వామి, ఓదెల రవి, కొనకటి రమేష్, నూటెంకి మొగిళి, భూస కుమారస్వామి, శైలజ, అడ్డగట్ల యువరాజు, కమ్మల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పీపుల్స్ డైరీ విలేకరులపై తప్పుడు కేసులు

# ఉపసంహరించుకోవాలి

### ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నిమ్మల సారయ్య

**మొగుళ్లపల్లి, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** నిజాలను నిర్భయంగా రాస్తున్న పీపుల్స్ డైరీ పత్రికపై అవినీతికి కొమ్ముకాస్తున్న ఒక వ్యక్తి పత్రికపై పరువు నష్ట దావా వేయడమే కాకుండా విలేకరులపై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని మొగుళ్లపల్లి మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నిమ్మల సారయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని లక్ష్మీ సాయి గార్డెన్లో శనివారం జరిగిన ప్రెస్‌క్లబ్ సమావేశంలో నిమ్మల సారయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని. అవినీతిని భూకబ్జాలను ఎండగడుతూ. కొందరు స్వార్ధ నాయకులు చేస్తున్న తప్పులను ప్రజలకు తెలియజేసే వారే నిజమైన జర్నలిస్టులని. సమాజంలో జరుగుతున్న తప్పులను ప్రజల ముందుకు తీసుకువచ్చి నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్టుపై తప్పుడు కేసులు నమోదు చేయడం పత్రిక స్వేచ్ఛను హరించడమేనని. మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని మొగుళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్ పీపుల్స్ డైరీ పత్రికకు పూర్తిగా సంఘీభావం తెలియజేస్తుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మల సారయ్య స్పష్టం చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో తోకల వేణు, రాళ్ల బండి శ్రీనివాస్, కట్కూరి ఐలయ్య, మంగళపల్లి శ్రీనివాస్, పెద్దోజు దేవేందర్, నిమ్మల భద్రయ్య, నాసాని విద్యాసాగర్, ఉప్పుల రవి కిరణ్, చెక్క శ్రీధర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సన్నాహక సమావేశానికి తరలిరండి : మల్లయ్య



**మొగుళ్లపల్లి, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ ఐలయ్య, అధ్యక్షతన అంబేద్కర్ యువజన సంఘం 50వ ఆవిర్భావ సన్నాహక రాష్ట్ర సమావేశం హైదరాబాదులో జరిగే సమావేశానికి రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కమిటీలు, మండల కమిటీలు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ. అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాదులో సన్నహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు డా. జే బీ రాజు విచ్చేయుచున్నారనీ తెలిపారు. హైదరాబాదులో హైదరాబాదులో బీసీ భవన్ కోటీలో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సన్నాహక సమావేశానికి రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులతో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు సభ్యులు మేధావులు ఉద్యోగులు అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో తప్పకుండా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి


**ఏన్కూర్. జూన్ 13, (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండలం సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో శనివారం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, సిపిఐ(ఎం)పార్టీ జిల్లా నాయకులు బానోతు బాలాజీ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్ నేపథ్యంలో రైతుల కు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువుల విక్రయాలపై కఠిన నిఘా పెట్టి, రైతులను మోసం చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రుణమాఫీకి నోచుకోని గిరిజన రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, వారికి రుణమాఫీ వర్తింపజేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా, పౌరుల ఓట్లు తారుమారు కాకుండా కాపాడే బాధ్యత బూత్ లెవెల్ ఏజెంట్లదేనని స్పష్టం చేశారు. ప్రతి ఓటు విలువైనదని, ప్రజాస్వామ్య పరిరక్షణలో పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇక మండల పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సమావేశంలో చర్చించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. రైతు సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంలో సీపీఐ(ఎం) పార్టీ ముందుండి పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఏర్పుల రాములు, రేపల్లెవాడ మాజీ ఎంపీటీసీ భూక్యా లక్ష్మ, ఇటికాల లెనిన్, షేక్ జానీ,రేగల్ల తిరుమలరావు, కాలసాని సాయి ,వి రవి,నండూరి శ్రీను, స్వర్ణ కృష్ణారావు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న బానోతు బాలాజీ

## సీసీ రోడ్ల మంజూరు పట్ల ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ధన్యవాదాలు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల శ్రీను



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం రూ.30 లక్షల విలువైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంజూరు చేసిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎంపీటీసీ పూనమ్ సురేందర్, విజయలక్ష్మి నగర్ ఉప సర్పంచ్ గుడెల్లి రేణుక ఉపేందర్‌లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల శ్రీను హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిన అనంతరం గ్రామ ప్రజలకు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా విజయలక్ష్మి నగర్ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతిని ధులు, పార్టీ నాయకులు అధికారులకు కూడా వారు ధన్యవాదాలు తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణాపై వైరా పోలీసుల ఉక్కుపాదం

**వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ఇసుక మాఫియాపై కఠిన చర్యలు - అక్రమార్కులపై హిస్టరీ షీట్లు తెరిచేందుకు చర్యలు చెపట్టిన వైరా పోలీసులు**



**ఖమ్మం, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి చెందిన సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తరలిస్తూ... ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తూ.. వ్యవస్థీకృత కార్యకలాపాలను కొనసాగిస్తున్న ఇసుక మాఫియాపై వైరా పోలీసులు మరోసారి ఉక్కుపాదం మోపారు. వైరా పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన వాహన తనిఖీలలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం దొనబండ రీచ్ నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, మైనింగ్ పర్మిట్లు, ట్రాన్స్‌పోర్ట్ చలానాలు, ఈ-వే బిల్లులు లేకుండా సుమారు 25 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో ఖమ్మంకు చెందిన చల్లమల్ల వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు చల్లమల్ల సుమంత్ కుమార్, అలాగే లారీ డ్రైవర్ కొండేటి ఉపేందర్లను అరెస్టు చేశారు. ఇసుక రవాణాకు ఉపయోగించిన అశోక్ లేలాండ్ లారీ, ఎస్కార్ట్ వాహనంగా వినియోగించిన మహీంద్రా థార్ కారు, విక్రయాల కోసం ఉపయోగిస్తున్న టిప్పర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో నిందితులు ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ ధరకు ఇసుకను కొనుగోలు చేసి, ఖమ్మం, తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయించి అక్రమ లాభాలు పొందుతున్నట్లు అంగీకరించారు. ఈ సందర్భంగా నిందితుల నేర చరిత్రను పరిశీలించగా, చల్లమల్ల సుమంత్ కుమార్‌పై మొత్తం 12 క్రిమినల్ కేసులు నమోదై ఉండగా, వాటిలో పలు కేసుల్లో శిక్షలు కూడా విధించబడ్డాయి. అదేవిధంగా, చల్లమల్ల వెంకటేశ్వరరావుపై ప్రస్తుతం నమోదైన ఈ కేసుతో కలిపి మొత్తం 4 కేసులు నమోదైనట్లు దర్యాప్తులో వెల్లడైంది. గతంలో కూడా అక్రమ ఇసుక రవాణా, దొంగతనం, మోసం వంటి నేరాల్లో వీరు ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. అలవాటుగా నేరాలకు పాల్పడుతున్న ఇటువంటి వ్యక్తులపై హిస్టరీ షీట్లు ప్రారంభించడం, నిరంతర నిఘా ఏర్పాటు చేయడం, అవసరమైతే రౌడీ షీట్లు తెరవడం వంటి కఠిన చర్యలు చేపట్టబడతాయి.

## వైరా పోలీసుల కఠిన హెచ్చరిక

అక్రమ ఇసుక తవ్వకం, రవాణా, నిల్వ, కొనుగోలు లేదా విక్రయాల లో పాల్గొనే వ్యక్తులు, వాహన యజమానులు, డ్రైవర్లు, సహకరించే మధ్యవర్తులు ఎవరైనా సరే చట్టం ముందు తప్పించుకోలేరు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే, పర్యావరణాన్ని దెబ్బతీసే ఇటువంటి కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, వాహనాలను స్వాధీనం చేసుకోవడం, హిస్టరీ షీట్లు తెరవడం, పునరావృత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం వంటి చర్యలు కచ్చితంగా అమలు చేయబడతాయి. ప్రజలు కూడా అక్రమ ఇసుక రవాణా లేదా వ్యాపారం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి చట్ట పరిరక్షణలో భాగస్వాములు కావాలని వైరా పోలీసులు విజ్ఞప్తి చేశారు. "అక్రమ ఇసుక మాఫియాకు వైరా పోలీసుల స్పష్టమైన హెచ్చరిక--చట్టాన్ని ధిక్కరించే వారికి కఠిన శిక్షలు తప్పవు. అక్రమ ఇసుక రవాణా ఏ రూపంలోనైనా సహించబడదు."

# ఐఐటీ వారణాసిలో కొమరారం విద్యార్థికి సీటు

## గ్రామ ప్రజలు, తల్లిదండ్రుల హర్షం



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** కోమరారం గ్రామానికి చెందిన ఒక సాధారణ విద్యార్థి జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచి, ప్రతిష్టాత్మక ఐఐటీలో సీటు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. కొమరారం గ్రామం పరిధిలోని గుడి తండాకు చెందిన వాంకుడోత్ కమల్ కుమారుడు వాంకుడోత్ జస్వంత్ నాయక్ జాతీయ స్థాయి ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈరోజు విడుదలైన ఫలితాల కౌన్సెలింగ్ కేటాయింపుల్లో జస్వంత్ నాయక్‌కు ఐఐటీ వారణాసిలో సీటు లభించింది. మారుమూల తండా నుంచి వచ్చి, కష్టపడి చదివి దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థ అయిన ఐఐటీలో స్థానం సంపాదించడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. జస్వంత్ నాయక్ సాధించిన ఈ విజయం కొమరారం గ్రామానికి, గుడి తండాకు ఎంతో గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో అతను మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జస్వంత్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# వర్ధన్నపేటలో 96 గంటల సజీవ సమాధి ధ్యాన దీక్షా సంపూర్ణం







**వర్ధన్నపేట, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలో ఆధ్యాత్మిక శక్తుల సంగమం ఆవిష్కృతమైంది. అఘోర తంత్ర సాధనలో అత్యంత కఠినమైన సజీవ సమాధి ధ్యానాన్ని ప్రముఖ సాధకులు రామకృష్ణ అఘోర అత్యంత నిష్ఠతో చేపట్టారు 96 గంటల పాటు కొనసాగిన ఈ మహా ధ్యాన దీక్ష జూన్ 9న మధ్యాహ్నం 12:15 నిమిషాలకు ప్రారంభమై జూన్ 13 మధ్యాహ్నం 12:15 నిమిషాలకు దిగ్విజయంగా ముగిసింది. ఈ అరుదైన ఆధ్యాత్మిక ఘట్టానికి కాశీ క్షేత్ర మహాత్ములు దేశీరాం బాబా శిష్యులు 9 సంవత్సరాల కఠోర దీక్షా సాధకులు కాళభైరవ పంచలోహ కడియ సాధకులు కాళభైరవ ఉపాసకులు అయిన విజయ్ నాయక్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు. మానవాతీతమైన సంకల్ప బలంతో 96 గంటల పాటు దీక్షలో ఉన్న రామకృష్ణ అఘోర కి నిర్ణీత సమయం ముగియగానే విజయ్ నాయక్ ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ధ్యాన విరమణ చేయించారు కాళభైరవ ఉపాసకులుగా విశేష అనుభవం కలిగిన విజయ్ నాయక్ పర్యవేక్షకత్వంలో ఈ ఆధ్యాత్మిక ప్రక్రియ ఎంతో పవిత్రంగా శక్తివంతంగా సాగింది. అఘోర మార్గంలో సాధన యొక్క గొప్పదనాన్ని గురు శిష్యుల అనుబంధాన్ని చాటిచెబుతూ సాక్షాత్తు కాలభైరవుని అనుగ్రహంతో ఈ దీక్ష సంపూర్ణం కావడం ఇల్లంద గ్రామంలో ఆధ్యాత్మిక శోభను నింపింది ఈ అరుదైన ఆధ్యాత్మిక ప్రక్రియను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు

# బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన ఎక్సలెంట్ విద్యార్థి

**పినపాక, జూన్ 13,(పీపుల్స్ డైరీ) :** ఇటీవల జరిగిన పాలిసెట్లో ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థి త్రిశాంత్ స్టేట్ 72వ ర్యాంకు సాధించిన విషయం మరువక ముందే శనివారం వెలువడిన త్రిబుల్ ఐటీ ఫలితాల్లో ఆర్‌జియుకెటి బాసరలో సీటు సాధించిన డి.షణ్ముఖ ప్రియ. ఆమెను అభినందించి ఘనంగా సత్కరించిన ఎక్సలెంట్ భాషా హై స్కూల్ చైర్మన్ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఖాదర్, గబ్బర్, బండారు నరేంద్ర, ముక్కు వెంకట నర్సారెడ్డి , ప్రిన్సిపల్ అంకం సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాసర త్రిబుల్ ఐటీలో సీటు కోసం రాష్ట్రం నలుమూలల నుండి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వేల సంఖ్యలో పోటీ పడుతుంటారు. కారణం ఒక్కసారి ఇందులో సీటు సాధిస్తే ఆరు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యాభ్యాసం పూర్తిచేసుకుని ఉద్యోగం సాధించే బయటికి వస్తారు అనేది అక్షర సత్యం. పినపాక మారుమూల ప్రాంతంలో బట్టి విధానానికి స్వస్తి పలుకుతూ ఎక్సలెంట్ భాషా హై స్కూల్ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు అనడానికి పోటీ పరీక్షల్లో వరస ఫలితాలే నిదర్శనం అనడంలో అతిశయోక్తి లేదు అని అన్నారు. ప్రతి పోటీ పరీక్షలో తమ విద్యార్థులను ముందు వరుసలో నిలబెడుతున్న ఎక్సలెంట్ భాషా హై స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు, పలువురు విద్యావంతులు ప్రశంసలజల్లు కురిపిస్తున్నారు.



# రేపటి నుండి పాఠశాలల పున:ప్రారంభం

**జూన్ నెల వచ్చిందంటే చాలు తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. సోమవారం నుండి పాఠశాలలు పున: ప్రారంభం. కానున్నాయి. పాఠశాలలు తెరుచుకోనున్నాయని.. ఫీజులు కట్టాలని విద్యా సామగ్రి కొనుగోలు చేయాలని పాఠశాలల యాజమాన్యాలు వెంటాడుతుండడంతో పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. అప్పుడే కొత్త పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సామగ్రి కొనాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. పాఠశాలలో ప్రత్యేక క్లాసులు, స్కిల్స్ డెవలప్మెంట్, జనరల్ నాలెడ్జ్, డిజిటల్ క్లాసుల పేరిట ఫీజులను దండుకుంటుడడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు విలవిలాడుతున్నారు. ప్రైవేట్ యాజమాన్యాల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలు తెరిచి ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు, డ్రెస్సులు, టై, బెల్టులు పాఠశాలల్లోనే విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత విద్యాశాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుంది..**




**సామాన్యుడి గుండెల్లో ఫీజుల దడ!**
**ప్రైవేట్ స్కూళ్లలో యథేచ్ఛగా దోపిడీ!**
**పుస్తకాలు, యూనిఫాంల పేరిట వ్యాపారాలు..**
**కన్నెత్తి చూడని విద్యాశాఖ!**
**అక్షరం ముక్క లేదు.. అప్పుల ముట్టడి మొదలైంది**
**మధ్యతరగతిపై 50 వేల అదనపు భారం!**
**ప్రైవేట్ స్కూళ్ల 'ఫీజుల' దందా..**
**క్లాస్ రూమ్స్ కాదు.. అవి షాపింగ్ మాల్స్**
**స్కూళ్లలోనే బుక్స్, బెల్టుల విక్రయాలు!**
**అధికారుల 'మామూళ్ల' నిద్ర..**
**తల్లిదండ్రుల నిలువు దోపిడీ!**

**నల్లబెల్లి, జూన్ 13 (పీపుల్స్ డైరీ) :** జూన్ నెల అంటేనే తల్లిదండ్రుల్లో ఒక రకమైన దడ మొదలవుతుంది. ఖర్చు భారంగా మారిన పిల్లల భవిష్యత్ కోసం వెచ్చించక తప్పదని భావించి ఖర్చులకు వెనుకాడడం లేదు. సామాన్య, మధ్య తరగతి వారు ప్రైవేటు ఉద్యోగులు ఇందు కోసం కొన్ని నెలల నుంచే తమ ఖర్చులను తగ్గించుకోవడంతోపాటు ఇతర పనుల కోసం డబ్బులను వెచ్చించకుండా వాయిదా వేసుకుంటున్నారు. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, బుక్కులు, లంచ్‌బాక్సులు వంటి ఖర్చులకు అప్పుల కోసం పరిగెత్తే పరిస్థితులు నెలకొన్నాయి.. ఇప్పటికే పుస్తకాలు అందుబాటులోకి రాగా జిల్లాలోని మండలాలకు సైతం తరలించారు. యూనిఫాం.. ఇతర ఖర్చుల భారం పాఠశాలలు తెరుచుకోవడంతోనే ఫీజులు చెల్లించడం ఒక భారమైతే ఇతర ఖర్చులు ఇబ్బందులకు గురి చేస్తాయి. పిల్లలను పాఠశాలలకు పంపించడానికి యూనిఫాం ఇతర సామగ్రి కొనుగోలు కష్టంగా మారుతుంది. పుస్తకాలు, డ్రెస్‌లు, షూ, సాధారణ దుస్తుల ఖర్చు, బస్సు ఫీజు ఇలా అనేక విషయాలపై




తల్లిదండ్రులు లెక్కలు వేసుకుంటారు. కొన్ని పాఠశాలల్లో బయట నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు కొనుగోలుకు ఒప్పుకోరు. పాఠ్యపుస్తకాలు, బ్యాడ్జీలు, పాఠశాలల్లోనే కొనుగోలు చేయడంతో కనీసం ఉద్దెర పొందే పరిస్థితి ఉండదు. యాజమాన్యాలు నిర్ణయించిన రేటుకు తీసుకోవడానికి కూడా పిల్లల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు.

## పాఠశాలలోనే యథేచ్ఛగా పుస్తకాలు, డ్రెస్సులు, టై, బెల్టుల విక్రయాలు..

నల్లబెల్లి మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలో పుస్తకాలు, యూనిఫాం, టై, బెల్టులు, బ్యాడ్జీలను విక్రయించవద్దని, అన్ని తమ పాఠశాలలోనే కొనాలని నిబంధన పెట్టవద్దని ప్రభుత్వం తెగేసి చెబుతున్నా ప్రైవేటు ఆగడాలకు అడ్డూ, అదుపు లేకుండా పోతుందని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలోనే యథేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు మేల్కొని, ప్రైవేటు పాఠశాలల యాజమానులు ఇచ్చే కాసుల కోసం ఆశపడకుండా ప్రైవేటు పాఠశాలలో సాగుతున్న పుస్తకాలు వ్యాపారాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రతీ ఇంటికి అదనంగా రూ.50 వేల ఖర్చు

జూన్‌లో విద్యా సంవత్సరం ప్రారంభమవుతుండటేనే ప్రతీ ఇంటిలో ఎల్‌కేజీ నుంచి పదోతరగతి, ఇంట ర్మీడియట్ వరకు టర్మ్‌ఫీజులు, బస్సు రవాణాతోపాటు ఇతర ఖర్చులు కలిపితే రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చవుతుంది. జిల్లాలోకి కార్పొరేట్ పాఠశాలలు రావడంతో పిల్లల చదువుల కోసం మధ్య తరగతి కుటుంబాలు కూడా మొగ్గు చూపుతున్నాయి. ఇంజనీరింగ్ చదవాలంటే కళాశాలల్లో ఫీజురీయింబర్స్‌మెంట్ మినహాయించిన కళాశాలల ఫీజులు లక్షల్లోనే ఉన్నాయి. మరోవైపు హాస్టల్ ఫీజులు అదనపు భారం ఉంటాయి. ప్రైవేటు పాఠశాలల్లో స్కూల్ ఫీజులు వేలల్లో ఉన్నాయి. దీనికి తోడు ఈవెంట్స్ పేరుతో ఆదనపు వసూళ్లు కూడా ఉన్నాయి. పుస్తకాలతోపాటు బ్యాగ్‌లు టిఫిన్ బాక్సుల రేట్లు మండి పోతున్నాయి.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com